బాలాలయంలో వైభవంగా రాములోరి విగ్రహ ప్రతిష్ట

విశాలాంధ్ర - ఒంటిమిట్ట : రెండో అయోధ్యగా పేరుగాంచిన ఒంటిమిట్ట రామాలయంలో ఆదివారం భారత పురావస్తు శాఖ వారు ఏర్పాటుచేసిన బాలాలయంలో సీతారామ లక్ష్మణ విగ్రహాల ప్రతిష్ట వైభవంగా ఆలయ అర్చకులు వీణ రాఘవాచార్యులు శ్రావణ్ కుమారులు నిర్వహించారు. పాత కళ్యాణ మండపంలో శోభాయమానంగా ఏర్పాటుచేసిన నమూనా బాల ఆలయంలో సీతారామ లక్ష్మణ గ్రహాలకు ప్రాణ ప్రతిష్ట చేశారు. బాలలయం ఎదురుగా చిన్న ధ్వజ స్తంభాన్ని ఏర్పాటు చేశారు. పుణ్యాహా మహోత్సవ పుణ్యాహ వాచనం వాస్తు హోమం నిత్య హోమం మహా పూర్ణా హుతి బాలాలయం దారు మూర్తి ప్రతిష్ట వేద స్వస్తి వంటి ప్రత్యేక పూజా కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. ఆదివారం నుంచి గర్భాలయంలోని మూలవిరాట్ దర్శనాలను నిలిపివేశారు. భక్తులు బాలయాలయంలోని కోదండరాములవారిని దర్శించుకోవాలని ఆలయ అధికారులు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఈవో నటేష్ బాబు, ఆలయ అర్చకులు, భక్తులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర

వైఎస్ఆర్ కడప జిల్లా | అన్నమయ్య జిల్లా

సోమవారం 9, సెప్టెంబర్ 2024 | 8 పేజీలు

తిను బండారాల్లో కల్తీ జోరు..

టేస్టింగ్ సాల్ట్ వాడకం అధికం - పట్టించుకోని ఫుడ్ ఇన్స్పెక్టర్లు

విశాలాంధ్ర-రాయచోటి : మారుతున్న జీవన పరిస్థితులకు అనుగుణంగా మనిషికి అనేక జబ్బులు చుట్టుముడుతున్నాయి. దీనికి తోడు ఆహార ఉత్పత్తులు అడ్డదిడ్డంగా చేయడం కల్తీ ఆహారాన్ని విక్రయించడం లాంటి వ్యవహారాలు మరింత అధికమయ్యాయి. దాబాలు, స్ట్రీట్ వ్యాపారులు, ఫాస్ట్ ఫుడ్ సెంటర్లు ఇలా చెప్పుకుంటూ పోతే అనేక తినుబండారాల అమ్మకాలు విచ్చలవిడిగా సాగుతున్నాయి. ఫాస్ట్ ఫుడ్ సెంటర్లు, ఫ్రూట్ సలాడ్ బండ్లు, ఇతర శీతల పానీయాల ఉత్పత్తులు, తీవ్ర కలుషితమైనవిగా ఉన్నప్పటికీ వాటిపై చర్యలు తీసుకునే వారు కరువయ్యారు. అధికారులు నామమాత్రపు దాడులతో సర్దుకుంటున్నారు. కొన్ని బిర్యాని సెంటర్లలో మాంసాన్ని ఫ్రిడ్జ్ లో పెట్టి రెండు మూడు రోజులు తరువాత కూడా తయారు చేసి విక్రయాలు చేస్తున్నారు. అన్నమయ్య జిల్లాలో వందలాది హోటల్లు ఫాస్ట్ ఫుడ్ సెంటర్లు స్ట్రీట్ హోటల్స్ ఎక్కడబడితే అక్కడ ఉన్నాయి. వీటిలో కల్తీ గుర్తించే అధికారులు లేకపోవడం ఆందోళన కలిగిస్తుంది. జిల్లాలో కొత్తగా హోటల్లో ఇతర తిను బండారాల అంగళ్లు ఏర్పాటు చేసుకునే సమయంలో లైసెన్స్ కోసం సంబంధిత కార్యాలయంలో దరఖాస్తు చేసుకుంటున్నారు. అయితే అధికారులు కనీసం ఆ దుకాణాలకు వెళ్లి పర్యవేక్షించే పరిస్థితి లేక పోతుంది. మామూళ్లు తీసుకొని అనుమతులు ఇస్తున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. కొన్ని హోటల్స్లో కస్టమర్లు ఆహారం సక్రమంగా లేదని ఫిర్యాదు చేసిన అధికారులు నామమాత్రపు వార్నింగ్తో సరిపెట్టుకున్నారు. రాయచోటి పట్టణంలో ఉన్న పలు హోటల్లు కనీస పరిశుభ్రత ఉండడం లేదు. దీనిపై నిరంతరం పర్యవేక్షించాల్సిన అధికారులు పట్టి పట్టనట్లు ఉండడంతో ఇష్టారాజ్యంగా హోటల్లో కల్తీ సరుకులు కల్తీ ఆహారం ప్రజలకు విక్రయిస్తున్నారు. ధరల సైతం అమాంతంగా పెంచారు. అన్ని వస్తువులు మార్కెట్ ధర కంటే అధికంగా ఇక్కడ ఇస్తున్నారు. బిర్యానీలు ఇతర ఆహార పదార్థాలు సైతం హోటల్ను బట్టి 190 నుంచి 500 దాకా విక్రయిస్తున్నారు. అందులో నాణ్యత ఉందా లేదా అన్నది ప్రశ్నించేవారు లేకపోవడంతో విష్టారాజ్యంగా అమ్మకాలు చేస్తున్నారు. అలాగే పట్టణంలో ఎక్కడ చూసినా టీ హోటల్లు ఏర్పాటయ్యాయి. టీ హోటల్లో పరిశుభ్రత ఉందా లేదా టీ కాఫీ పౌడర్ ఏమి వాడుతున్నారని పరిశీలించే అధికారి కనుమరుగయ్యారు. హోటల్ యజమానులు నాసిరకం పౌడర్లు వేసి టీ కాఫీ చేసి కస్టమర్లకు అందజేస్తున్నారు. దీంతో ప్రజల ఆరోగ్యం ముఖ్యంగా గ్యాస్ ట్రబుల్ తదితర వ్యాధులు -5లో

ఖనిజ సంపద...

దోపిడీపై ఆరా !

-జిల్లా పోలీసుల దృష్టికి వ్యవహారం
-ప్రోత్సహించేది లేదంటున్న ఎమ్మెల్యే ఆది
-ఆ ఏడుగురి కట్టడికి రంగం సిద్ధం



విశాలాంధ్ర-యర్రగుంట్ల : యర్రగుంట్ల, కమలాపురం మండలాల సరిహద్దు గ్రామాలైన కోడూరు, తురకపల్లె పరిసరాల నుండి ఎర్రమట్టి, గ్రావెల్, సుద్దను అక్రమంగా తరలిస్తున్న వ్యవహారంపై అటు అధికార యంత్రాంగంతో పాటు ఇటు ప్రజాప్రతినిధులు సైతం ఆరా తీసినట్లు సమాచారం. ఇష్టారాజ్యంగా అక్రమ రవాణాకు పాల్పడు తున్న వారిని కట్టడి చేయాలని కోరుతూ ఈ ప్రాంతానికి చెందిన పలువురు పౌరులు రాష్ట్ర మంత్రులు, జమ్మల మడుగు ఎమ్మెల్యే, ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేసిన సంగతి విదితమే. ఈ నేపథ్యంలో తొలి నుండి అక్రమ రవాణాను గట్టిగా వ్యతిరేకిస్తున్న ఎమ్మెల్యే చదిపిరాళ్ల ఆదినారాయణరెడ్డి ఈ దందాపై ఆగ్రహం వ్యక్తం చేసినట్లు తెలుస్తోంది. ఇదే సమయంలో జిల్లాలోని అసాంఘిక కార్యకలాపాలు, అక్రమ వ్యవహారాలపై ప్రత్యేక దృష్టి సారించిన జిల్లా ఎస్పీ హర్షవర్ధన్రాజు ఇటీవలి కాలంలో జిల్లాలోని ఇలాంటి దందాలకు పాల్పడుతున్న వారిని కడపకు పిలిపించి తమదైన శైలిలో కౌన్సిలింగ్ ఇచ్చినట్లు సమాచారం. ఈ నేపథ్యంలో ఎర్రగుంట్ల, కమలాపురం మండలాల సరిహద్దు ప్రాంతం నుండి కొనసాగుతున్న ఖనిజ సంపద అక్రమ రవాణాకు సంబంధించి బాధ్యులైన వారి వివరాలపై పోలీసుశాఖ ఆరా తీసినట్లు సమాచారం. ప్రజాప్రతినిధుల సహకారం లేనప్పటికీ కొంతమంది అధికారుల అండదండలతో పలువురు విపక్ష వైసీపీ శ్రేణులు ఈ దందాకు పాల్పడుతున్నట్లు ఉన్నతాధికారుల విచారణలో వెల్లడైనట్లు తెలిసింది. ఎర్రగుంట్ల పట్టణానికి చెందిన ముగ్గురు, మండల పరిధిలోని రెండు గ్రామాలకు చెందిన ముగ్గురు, అలాగే కమలాపురం మండలా ఓ గ్రామానికి చెందిన మరో వ్యక్తి మొత్తంగా ఏడుగురు ఈ వ్యవహారంలో కీలకపాత్ర పోషిస్తూ రూ.లక్షలు ఆర్జిస్తున్నట్లు అధికారుల ప్రాథమిక విచారణలో వెల్లడైనట్లు విశ్వసనీయ సమాచారం. సోమవారం జరిగే ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా ఈ వ్యవహారంపై మరోమారు ఉన్నతాధికారు లకు ఫిర్యాదు చేయాలని మరో కొందరు భావిస్తున్నట్లు సమాచారం. ముఖ్యంగా ఆ ఏడుగురి దందాకు అడ్డుకట్ట వేయడం ద్వారా విలువైన ఖనిజ -5లో

ఆశాలను విస్మరించిన ప్రభుత్వం

బాబు ఇచ్చిన హామీల అమలు కోసం రాష్ట్ర వ్యాప్తంగా ఆశా ఆందోళన

కనీస వేతనం 26 వేలు ఇవ్వాలి

వైద్య ఆరోగ్యశాఖ మహిళా ఉద్యోగులకు రక్షణ చట్టం చేయాలి

రాష్ట్ర అధ్యక్షురాలు పి. సుభాషిణి డిమాండ్

-వార్త మెయిన్లో

వేటగాళ్ల ఉచ్చుకు రైతు బలి

అడవి పందులకు వేసిన కరెంట్ తీగలు తగిలి రామచంద్ర మృతి

విశాలాంధ్ర-మదనపల్లి : అడవి పందుల కోసం వేటగాళ్లు తీసిన కరెంటు ఉచ్చులో చిక్కు కొని రైతు మృతి చెందడం తీవ్ర కలకలం రేపుతోంది. స్థానికులు, మదనపల్లె తాలూకా పోలీసులు తెలిపిన వివరాల మేరకు.. మదనపల్లె మండలం, సందిరెడ్డిపల్లె సమీపంలో అడవిలోని వాగుకు గుర్తు తెలియని వ్యక్తులు అడవి పందు లను వేటాడేందుకు కరెంటు తీశారు. మేకలు తప్పి పోయాయని బొమ్మన చెరువు గ్రామం, టేకులపాలెంకు చెందిన రైతు రామచంద్ర రాత్రి వాటిని వెతుక్కొంటూ వెళ్లి కరెంటు ఉచ్చు తగులుకొని అక్కడే ప్రాణాలు వదిలాడు. కరెంటు తీగలు తగిలి అడవి పంది సైతం చనిపోయింది. స్థానికులు గుర్తించి టేకుల పాలెంకు చెందిన రామచంద్ర (45) గా గుర్తించి కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. మృతుని కుటుంబీకులు సంఘటన స్థలం వద్దకు చేరుకొని కన్నీరు మున్నీరుగా విలపించారు. కాగా ప్రమాదం వార్త తెలియగానే తాలూకా సీఐ కళా వెంకట రమణ, ఎస్ఐ రవికుమార్ ఘటనా స్థలం వద్దకు చేరుకొని మృతదేహాన్ని పరిశీలించారు. మృతదేహానికి పంచానామా నిర్వహించి పోస్టు మార్టం కోసం స్థానిక సర్వజన బోధనాస్పత్రిలోని మార్చురీ కి తరలించారు. ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

రామచంద్ర కుటుంబాన్ని ఆదుకోవాలి

విశాలాంధ్ర- మదనపల్లె: మదనపల్లె మండలం, సందిరెడ్డి పల్లె సమీపంలోని అడవి లోని వాగు కు పందులను వేటాడేందుకు దండువారిపల్లి కి చెందిన వారు కరెంటు తీయడంతో. కరెంట్ షాక్ కు గురై టేకులపాళెం కు చెందిన రైతు రామచంద్ర మృతికి కారణమైన వారిపై పోలీసులు కేసు నమోదు చేసి కఠినంగా శిక్షించాలని, మృతి చెందిన రైతు రామచంద్ర కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి సాంబశివ, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి తోపు కృష్ణప్ప డిమాండ్ చేశారు. ఆదివారం టేకులపాళెం లో మృతి చెందిన రైతు రామచంద్ర కుటుంబసభ్యులతో సాంబశివ, కృష్ణప్ప మాట్లాడి వివరాలు తెలుసుకొని వారి కుటుంబానికి న్యాయం జరిగే వరకు అండగా ఉంటామన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మృతి చెందిన రైతుకు చెందిన మేకలు తప్పి పోయాయని రామచంద్ర రాత్రి వాటిని వెతుక్కొంటూ వెళ్లి రాత్రి పూట అడవి జంతువులకోసం తీసిన కరెంటు ఉచ్చు తగులుకొని అక్కడే ప్రాణాలు వదిలాడన్నారు. కరెంటు తీగలు తగిలి అడవిపంది సైతం చనిపోయిందన్నారు.. ఫారెస్ట్ అధికారులు కరెంట్ తీగలు తీసిన వారిపై కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు . రామచంద్ర కుటుంబ సభ్యులకు ఐదు ఎకరాల ప్రభుత్వ భూమిని ఇవ్వాలని, రాజకీయ పలుకుబడితో రామచంద్ర కుటుంబానికి అన్యాయం చేయాలని చూస్తే ఉద్యమిస్తామన్నారు.

వరద బాధితుల సహాయార్థం సిపిఐ విరాళాల సేకరణ

విశాలాంధ్ర - రైల్వేకోడూరు : భారత కమ్యూనిస్ట్ పార్టీ సిపిఐ రాష్ట్ర సమితి పిలుపు మేరకు విజయ వాడ వరద బాధి తుల సహాయార్థం గా ఆదివారం పెనగలూరు సిపిఐ మండల కార్యవర్గం మొత్తం మరియు సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి జె చిన్నయ్య ముఖ్య అతిథిగా విరాళాల సేకరణలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా చిన్నయ్య, ఆది నారాయణ మాట్లాడుతూ ప్రకృతి విజయవాడ ప్రజలపై విలయతాండవం చేయడంతో స్థానికులు అందరూ నిరాశ్రయులయ్యారని, కట్టు బట్టలతో మిగిలారని ఆవేదన వ్యక్తం చేశారు. మానవతా దృక్పథంతో ప్రజలు, దుకాణాదారులు, వ్యాపారస్తులు,స్వచ్ఛంద సంస్థల వారు తదితరులు ముందుకు వచ్చి తోచిన సహాయం అందించి విజయ వాడ వరద భాధితులను ఆదుకోవాలని కోరారు. విపత్తుల్లో వరద భాధితులను అందరం కలిసి కట్టుగా ఆదుకుందామన్నారు. వరద భాధితులకు అండగా నిలబడదామని కోరారు. సిపిఐ మండల కార్యదర్శి ఇ లక్ష్మీనారాయణ, కార్యవర్గ సభ్యులు ఆర్ శంకరయ్య, ఇ చలపతి, తదితరులు విరాళాల సేకరణలో పాల్గొన్నారు.

సీపీఐ విరాళాలు సేకరణ

విశాలాంధ్ర- యర్రగుంట్ల : వరద బాధితుల సహాయార్థం సీపీఐ రాష్ట్ర, జిల్లా సమితి పిలుపు మేరకు ఎర్రగుంట్ల నగర పం చాయితీ పరిధిలో ఆదివారం మండల సమితి ఆధ్వర్యం లో విరాళాలు సేకరించి ఈ సందర్భంగా జిల్లా కార్యవర్గ సభ్యులు ఎం.వి.సుబ్బారెడ్డి మాట్లాడుతూ బుడమేరుకు గండ్లు పడిన కారణం గా విజయవాడలోని అనేక ప్రాంతాలు ముంపుకు గురై అక్కడి ప్రజలు తీవ్రంగా నష్టపో యారని ఆవేదన వ్యక్తం చేశారు. భారత కమ్యూనిస్టు పార్టీ తనవంతు సహకారాన్ని అందించేందుకు వీలుగా విరాళాలు సేకరిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో నియోజకవర్గ సహాయ కార్యదర్శి నారాయ ణతో పాటు రమేష్, నాగేశ్వరరావు, వరప్రసాద్, సహదేవుడు, మస్తాన్, దాసరి సూర్యనారాయణరెడ్డి, షరీఫ్, ఆదినారాయణరెడ్డి, ఇమాం సాహెబ్, శ్రీనివాసులు, గంగయ్య, సుబ్బరాయుడు తదితరులు పాల్గొన్నారు.

డబ్బుల కోసం నిర్మాణం చేపట్టారు

సిహెచ్‌సి నిర్మాణంపై ఎమ్మెల్యే చైతన్యరెడ్డి అసంతృప్తి

విశాలాంధ్ర-చెన్నూరు : స్థానిక సామాజిక ఆరోగ్య కేంద్రం నిర్మాణంలో కాంట్రాక్టర్ కేవలం డబ్బుల కోసమే నిర్మాణాలు మొదలుపెట్టినట్టు ఉంది తప్ప ప్రజలకు ఉపయోగ పడే విధముగా ఆసుపత్రి నిర్మాణం చేపట్టినట్టు లేదని కమలాపురం శాసన సభ్యులు పుత్తా కృష్ణ చైతన్య రెడ్డి అన్నారు. శనివారం సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని పరిశీలించిన అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ గత టిడిపి ప్రభుత్వం లోనే టెండర్లు పిలవడం జరిగిందన్నారు. ఐదేళ్ల వైసిపి పాలనలో నిర్మాణం చేపడుతూనే ఉన్నారన్నారు. నిర్మాణం పూర్తి కాకుండానే శిలాఫలకాలు వేసుకున్నారని, బిల్డింగ్ లో నాణ్యత లేదన్నారు. ముందు భాగం చూడటానికి పెయింట్ తో అందంగా తీర్చిదిద్దారని, లోపల మాత్రం అప్పుడే పెయింట్ లేచి పోవడం, పాత వాటికే రంగులు దిద్దడం, నాణ్యత లేకుండా నిర్మాణం చేపడుతున్నారు అన్నారు. ఆరోగ్య కేంద్రం చుట్టూ నీళ్ల నిలబడి పిచ్చి మొక్కలు ఎక్కువగా ఉండడం ఏంటని, కాంట్రాక్టర్ను చెప్పి మొత్తం బిల్డింగ్ చుట్టూ పనులను చేపించుకోవాలన్నారు. ఆసుపత్రికి జబ్బు నయం అయ్యేందుకు వస్తున్నారని ఈ పరిసరా లు చూస్తే కొత్త రోగం వచ్చే విధంగా ఉన్నా యని ఎమ్మెల్యే అసంతృప్తి వ్యక్తం చేశారు. ఆరోగ్య కేంద్రం చుట్టూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని, బిల్డింగ్ నిర్మాణంలో ఉన్నప్పుడే పరిసరాల పనులు చేపించుకోవాలని వైద్యులకు సూచించారు. బిల్డింగ్ కు సంబంధించిన డిఈ, ఈఈలను పిలిపించి వారికి తగు సూచనలు అందివ్వడం జరుగుతుందని, ఈ ఆరోగ్య కేంద్రం నిర్మాణంలో ఉన్న బిల్డింగ్ పై ఎంక్వయిరీ వేస్తామని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు కల్లూరు విజయభాస్కర్ రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ శివారెడ్డి, రాష్ట్ర రైతు విభాగం నాయకులు మల్లికార్జునరెడ్డి, మైనార్టీ నాయకులు షబ్బీర్ హుస్సేన్, తెలుగుదేశం మండల యూత్ అధ్యక్షుడు చాణక్య, ఆవుల పవన్ కుమార్ రెడ్డి, వేల్పుల సుబ్రహ్మణ్యం, మణికంఠ, ఆటో బాబు, చిన్నయ్య, రాంప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

ఆరోగ్య పరికరాలు అందజేత

విశాలాంధ్ర- చెన్నూరు : తెలుగుదేశం పార్టీ యువ నాయకులు గుగ్గిళ్ళ చాణుక్య కుమారుడు మోక్షానందన్ పుట్టినరోజు సందర్భంగా చెన్నూరు గవర్నమెంట్ హాస్పిటల్ నందు కమలాపురం శాసనసభ్యులు పుత్తా కృష్ణ చైతన్య రెడ్డి చేతుల మీదుగా హాస్పిటల్ కు ఉపయోగపడే ట్వాంటి, ఆక్సిజన్ కాన్సెంట్రేటర్, నెబ్యులైజర్ ఐ వి స్టాండ్స్ ,డిజిటల్ బీపీ మానిటర్స్ , మాన్యువల్ బిపి చెక్ అప్ మిషన్, ఆక్సిజన్ ఫ్లో మీటర్ , బెడ్ సైడ్ గ్రీన్ స్క్రీన్ స్టాండ్ , పేషెంట్లకు బెడ్లు పండ్లు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో చాణుక్య కుటుంబ సభ్యులు, బంధువులు, మిత్రులు, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

కెసి గుప్తా సేవలు యువతకు స్ఫూర్తి

విశాలాంధ్ర-పులివెందుల:: వాసవి క్లబ్ వ్యవ స్థాపకులు కల్వకుంట్ల చంద్రశేఖర్‌గుప్తా అందించిన సేవలు నేటి యువతకు స్ఫూర్తిదాయకమని వాసవి వనిత క్లబ్ అధ్యక్షురాలు పబ్బతి మాధవీలత, క్లబ్ అధ్యక్షుడు మహేంద్రబాబు, ఆవోపా అధ్యక్షులు మేడం దినేష్‌గుప్తాలు పేర్కొన్నారు. వాసవిక్లబ్ వ్యవ స్థాపకులు కెసి గుప్తా పుట్టినరోజును పురస్కరించు కుని స్థానిక అమ్మవారిశాలలో ఆర్యవైశ్య ప్రాతికేయులు మిట్ట మహేష్‌గుప్తా, సునీల్, కేశవ, పుల్లయ్యను వారు సన్మానించారు. ఆర్యవైశ్యుల్లో ఆర్థిక అసమానతలను తొలగించి అందరూ సమానంగా ఉండాలన్న ఉద్దేశమన్నారు. పేదలకు ఒక్కో వ్యక్తికి వడ్డీలేకుండా రూ. 25వేల వరకు అరువుగా ఇవ్వడం, సామాజిక సేవలకు ప్రాధాన్యత నివ్వడం వాసవి క్లబ్ ముఖ్య ఉద్దేశమన్నారు. 1961లో తొలుత హైదరాబాద్‌లో స్థాపించారన్నారు. అనంతరం ఇంతింతై వటుడింతై అన్న చందంగా అంచెలంచెలుగా అభివృద్ధి చెంది 2008 డిసెంబరు 23వ తేదీ నాటికి ప్రపంచ వ్యాప్తంగా 1800 క్లబ్‌లు స్థాపించారన్నారు. అలాగే 11మంది సభ్యులతో ఏర్పాటైన క్లబ్ 93వేల మందితో కొనసాగుతోం దన్నారు. వాసవి క్లబ్ మున్ముందు మరిన్ని సేవలు అందించాలని వారు కోరారు. కార్యక్రమంలో ఆర్య వైశ్యసంఘం అధ్యక్షుడు కొత్తపు రవికుమార్, సంఘ నాయకులు కామిశెట్టి త్రివేణి కుమార్, మేడా హరి చంద్ర ప్రసాద్, దుద్దకుంట నాగభూషణం, కాంబోజి గంగాధర టీచర్ మేడా సాయి బాబా వాసవి కాలనీ వినోద్, మేడా రమణయ్య, ఎల్ఐసి చంద్రమౌళి, రంగా మెడికల్ స్టోర్ శబరి పాల్గొన్నారు.

భక్తి శ్రద్ధలతో వినాయక చవితి వేడుకలు

విశాలాంధ్ర-లింగాల: లింగాల మండల వ్యాప్తంగా భక్తి శ్రద్ధలతో వినాయక చవితి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ప్రత్యేక మండపాలు ఏర్పాటు చేసి వినాయక ప్రతిమలను నెలకొల్పి పూజలు నిర్వహించారు. లింగాల ముస్లిం వీధిలో ఏర్పాటు చేసిన వినాయక మండపం వద్ద వైసీపీ సీనియర్ నేత సారెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి, అలాగే ఎగువ లింగాలలో రామాలయం సమీపంలో ఏర్పాటు చేసిన మండపం వద్ద ఎడుగూరు వెంకటరామిరెడ్డిల ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. సోమవారం గణేష్ నిమజ్జనం చేయనున్నట్లు గణేష్ ఉత్సవ కమిటీ నిర్వాహకులు ఈ సందర్భంగా వెల్లడించారు.

భక్తులకు అన్నదానం

విశాలాంధ్ర-పులివెందుల: పులివెందుల నియోజకవర్గ వ్యాప్తంగా ఆదివారం వినాయక మండపాల వద్ద అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. వినాయక పర్వదినం పురస్కరించుకొని ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం ఏర్పాటు చేశారు. దీనితో వినాయకుడు రెండో రోజు పూజలు అందుకున్నారు. ఇక ముగింపుగా సోమవారం పూజలు అందుకున్న వినాయకుడు నిమజ్జనానికి తీసుకెళ్లి అనంతరం కైలాసగిరి వెళ్తారని భక్తులు ఈ సందర్భంగా వెల్లడించారు.

ఘనంగా వినాయక చవితి వేడుకలు

విశాలాంధ్ర - ఒంటిమిట్ట : మండలంలో వాడవాడల వినాయక చవితి వేడుకలు ప్రజలు ఘనంగా నిర్వహించారు. శనివారం ప్రత్యేక మండపాలు ఏర్పాటు చేసి అందులో భారీ వినాయక విగ్రహాలను ఏర్పాటు చేసి ప్రత్యేక పూజలు నిర్వహిం చారు. వరుసగా మూడు రోజులు గాని ఐదు రోజులు గాని తొమ్మిది రోజులు గాని వినా యక మండపాలలో వినాయకుడు కొలువు దీర నున్నారు. అనంతరం వినాయక విగ్రహా లను భారీ ఊరేగింపుతో నిమజ్జనం చేయనున్నారు.

ఘనంగా వినాయకునికి పూజలు

విశాలాంధ్ర- రామాపురం: మండలంలోని 13 గ్రామ పంచాయతీ పరిధిలోని గ్రామాలలో శనివారం నుంచి వినాయక చవితి పండుగ సందర్భంగా పల్లెల్లో విగ్రహాలను భారీగా ఏర్పాటు చేశారు. ఉదయం నుంచి మహిళలు ప్రజలు భక్తిశ్రద్ధలతో పూజలు చేసి చల్లగా చూడాలని వారు దేవుని ప్రార్థించారు. పూజలు చేస్తూ ప్రసాదాలను పంచి పెడుతూ టెంకాయలు కొడుతూ ప్రజలు వారి మొక్కుబడును తీర్చుకుంటున్నారు. ఉదయం ప్రసాదాలు. మధ్యాహ్నం భోజనాలు. రాత్రులు పలు రకాల సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. రామాపురం మండలంలో ప్రజలు ఎంతో భక్తి భావముతో సంతోషంగా దేవుని కి పూజలు చేశారు ఈ కార్యక్రమంలో అంజన్ రెడ్డి శివారెడ్డి పట్టాభి రెడ్డి పాల్గొన్నారు

మట్టి తోలకంపై పెద్దనపాడులో ఘర్షణ

ఇరువర్గాలపై పోలీసులు కేసు నమోదు

విశాలాంధ్ర–యర్రగుంట్ల : మండల పరిధిలోని పెద్దనపాడు గ్రామంలో శనివారం రాత్రి టీడీపీ, వైసీపీ వర్గీయుల మధ్య జరిగిన ఘర్షణకు సంబంధించి ఎర్రగుంట్ల పోలీసులు ఇరువర్గాలపై కేసు నమోదు చేశారు. గ్రామ సమీపంలోని మట్టిని ఇతర ప్రాంతానికి చెందిన కొందరు వైసీపీ శ్రేణులు తరలిస్తుండగా వారికి గ్రామానికి చెందిన అధికార పార్టీ వర్గీయుల మద్దతు ఉందన్న భావనతో గ్రామ వైసీపీ శ్రేణులు అడ్డుకొనే ప్రయత్నంలో ఈ గొడవ జరిగినట్లు తెలుస్తోంది. ఘర్షణకు సంబంధించి పోలీసులు ఇరువర్గాలపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ఇదిలా ఉండగా మట్టిని తరలించేందుకు వినియోగిస్తున్న వాహనాలు ఘటనా స్థలంలోనే ఉన్నప్పటికీ వాటిని స్వాధీనం చేసుకోకపోవడంపై చర్చకు దారితీసింది.

వాడవాడలా కొలువుదీరిన బొజ్జ గణపయ్యలు

విశాలాంధ్ర–పులివెందుల: పులివెందుల నియోజకవర్గ వ్యాప్తంగా దాదాపు అన్ని గ్రామాలలో వినాయక చవితి వేడుకలు గా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ప్రత్యేక మండపాలలో బొజ్జ గణపయ్యలు కొలువు తీరారు. వినాయక చవితి పండుగ వచ్చింది. దాదాపు మండలం పరిధిలో లోని అన్ని గ్రామాలల్లో ప్రత్యేక మండపాలు ఏర్పాట్లు చేసి వినాయక ప్రతిమలకు పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కోలాటం తదితర సంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. ఈ క్రమంలో మూడు రోజుల అనంతరం అనగా సోమవారం నిమజ్జనం వేడుకలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఆయా గ్రామాల ఉత్సవ కమిటీ నిర్వాహకులు వెల్లడించారు.

ట్రిపుల్ఐటీ కళాశాలలో: వేంపల్లె మండలం ఇడపులపాయ ట్రిపుల్ఐటీ కళాశాలలో విద్యార్థుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక చవితి వేడుకల్లో ఎమ్మెల్సీ భూమిరెడ్డి రామగోపాల్‌రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వినాయకుడికి ఆయన ప్రత్యేక పూజలు చేశారు. రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని కోరుకుంటున్నానని అదే స్ఫూర్తితో ఎన్డీయే ప్రభుత్వం ముందుకు సాగుతుందని రామగోపాల్‌రెడ్డి వెల్లడించారు.

జిల్లా స్థాయి అథ్లెటిక్స్ పోటీలు విజయవంతం

విశాలాంధ్ర–ప్రొద్దుటూరు: బాషా అథ్లెటిక్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆదివారం నాడు పట్టణంలోని స్థానిక అనిబిసెంట్ మున్సిపల్ హైస్కూల్ మైదానంలో అండర్ 18, 20, 23 స్త్రీ, పురుషులకు జిల్లా స్థాయి అథ్లెటిక్ పోటీలు నిర్వహించారు. ఇందులో జిల్లా నలుమూలల నుండి 200మంది క్రీడాకారులు పాల్గొన్నారు. అండర్ 18, 20, 23 స్త్రీ పురుషులకు 100మీటర్లు, 200మీ, 400మీ, 1000మీ, లాంగ్ జంప్, హై జంప్, షాట్‌పుట్, డిస్కస్ త్రో, జావలిన్ త్రో క్రీడాంశాలలో పోటీ నిర్వహించారు. ఈ క్రీడల్లో ప్రతిభ కనబరిచిన మొదటి, ద్వితీయ స్థానాల్లో గెలుపొందిన క్రీడాకారులను సెప్టెంబర్ 14, 15,16వ తేదీలలో ఆచార్య నాగార్జున యూనివర్సిటీ గుంటూరులో జరగబోయే ఏపీ స్టేట్ జూనియర్ అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్‌కు జిల్లా జట్టుకు ఎంపికయ్యారు. ఈ క్రీడల నిర్వహణలో వ్యాయామ సంచాలకులు నాగూర్ బాషా, రాఘవేంద్ర, నాగేశ్వర రావు, అనిల్, ఖాదర్ రెడ్డి, దిలీప్, మురళీ, కుమార్, పెంచల్ రెడ్డి, జగదీశ్వర్ రెడ్డి ఎస్సార్‌ఐటి, ఖాజా మొహిద్దీన్ మ రియు సీనియర్ క్రీడాకారులు రబ్బాని సహకరించారని వారందరికి నిర్వాహకులు అఫ్సర్ బాషా, కార్యదర్శి బాషా అథ్లెటిక్ ఫౌండేషన్ ధన్యవాదాలు తెలిపారు.

వరద బాధితులకు అంజుమన్ కమిటీ చేయూత

విశాలాంధ్ర – ప్రొద్దుటూరు: ప్రొద్దుటూరు అంజు మన్ అహలే ఇస్లాం కమిటి అధ్యక్షులు 4 టన్నుల బియ్యం, నిత్యావసర వస్తువులతో పాటు రూ.10 లక్షల నగదును సేకరించినట్లు అంజుమన్ అహలే ఇస్లాం కమిటి గౌరవ అధ్యక్షుడు వీఎస్ ముక్తియార్, అధ్యక్షులు బొల్లవరం బాషాలు పేర్కొన్నారు. స్థానిక మైదుకూరు రోడ్డులోని నజీరుల్లాషా షాదిఖానాలో పాత్రికేయులతో మాట్లాడుతూ రాష్ట్రంలో ఇంతటి విపత్తు ఎన్నడూ రాలేదన్నారు. వరదల కారణంగా సర్వం కోల్పోయిన వరద బాధితుల కోసం ప్రొద్దు టూరు అంజుమన్ అహలే ఇస్లాం కమిటీ ఆధ్వర్యంలో రూ.10లక్షల నగదుతో పాటు 4టన్నుల బియ్యం నిత్యావసర వస్తువులను సూకరించడం జరిగిందన్నా రు. ఈ కార్యక్రమంలో అంజుమన్ అహలె ఇస్లాం కమిటీ కార్యదర్శి ఇలియాస్, ఇనాయతుల్లా, షబ్బీర్, దాదాపీర్, హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

గణేష్ నిమజ్జనానికి పటిష్ట చర్యలు: సిఐ

విశాలాంధ్ర – రైల్వేకోడూరు: అన్నమయ్య జిల్లా ఎస్పీ విద్యాసాగర్ నాయుడు అదేశాల మేరకు, రాజంపేట డిఎస్పి సుధాకర్ అధ్వర్యంలో సోమవారం సాయంత్రం మంగంపేట చెరువులో జరిగే గణేష్ నిమజ్జనానికి రూరల్ సిఐ పసుపుల వెంకటేశ్వర్లు పటిష్ట చర్యలు చేపట్టారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ వినాయక విగ్రహాల కమిటీ వారు జిల్లా పోలీసు అధికారుల ఉత్తర్వుల మేరకు నడుచుకోవాలన్నారు. అతిక్రమిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. వినాయక విగ్రహాలను ట్రాక్టర్ లో నిమజ్జనానికి తరలించే సమయంలో కమిటీ వారు జనాలను అదుపు చేయాలని చూసించారు. సాయంత్రం చీకటి పడకముందే నిమజ్జనాన్ని పూర్తి చేస్తే అందరికీ మంచి దన్నారు. మద్యం సేవిం చి డ్రైవింగ్ చేయరాదని హెచ్చరించారు. ట్రాఫిక్ కు అంతరాయం లేకుం డా పోలీసులకు సహక రిస్తూ ముం దస్తు చర్యలు తీసుకోవాలని చూసిం చారు. పోలీసులను కూడా అప్రమత్తం చేశారు. రూరల్ సిఐ పరిధిలోని ఎస్ఐ లు మహేష్ (ఓబులవారిపల్లి), రఘురాం (చిట్వేల్) హెడ్ కానిస్టేబుల్స్, కానిస్టేబుల్స్, హొం గార్డుల సు వినాయక నిమజ్జనం కోసం అప్రమత్తం చేశారు.

కమ్మ పాలెంలో క్లీన్ అండ్ గ్రీన్

విశాలాంధ్ర– సిద్ధవటం : సిద్ధవటం మండలం జంగాల పల్లె గ్రామపంచాయతీ సమస్యల వలయం నుండి కమ్మపాలెం గ్రామంలో గ్రామ మహిళా సర్పంచ్ వెంకటమ్మ అధ్యక్షతన ఆదివారం కమ్మపాలెం గ్రామంలో పలు సీసీ రోడ్లు ఇరువైపులా ఉన్న ముళ్ళ పొదలను పూర్తిగా తొలగించారు కూటమి ప్రభుత్వం వచ్చాక గ్రామాలకు మహర్దశ రావడం శుభ పరిమాణమని గ్రామస్తులు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆ ప్రాంత వాసులు మాట్లాడుతూ పలు పత్రికా ప్రకటనలలో సమస్యల వలయంలో జంగాల పల్లె అనే ప్రకటనలతో అధికారులు స్పందించి యుద్ధ ప్రాథమిక దిశగా పనులు చేపడుతున్నారని వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. బజాజ్ షోరూం అధినేత అయ్యప్ప నాయుడు మాట్లా డుతూ రాష్ట్రంలో నూతన కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక గ్రామాలపై ప్రత్యేక దృష్టి పెడుతున్నారని గత వైసిపి ప్రభుత్వం లో పలుమార్లు గ్రామ పంచాయతీలో సమస్యలపై విన్నవించుకున్న పట్టించుకునే వారు లేరని గ్రామ పంచాయతీలు అభివృద్ధి చెందాలంటే చంద్రబాబు నాయుడుతో సాధ్యమని గత వైసిపి ప్రభుత్వం 5 సంవత్సరాలు అధికారంలో ఉండగా ఏరోజైనా కూడా గ్రామాలపై దృష్టి సాధించారా అంటూ ఆయన అన్నారు మా గ్రామ పై ప్రజా అవసరాల నిత్య స్పందించిన అధికారులకు ధన్యవా దాలు తెలిపారు ఈ కార్యక్రమంలో నాగభూషణం నాయుడు, ఈశ్వరయ్య సాయి పాల్గొన్నారు.

దోమల బెడదతో ఇబ్బందులు పడుతున్నాం

విశాలాంధ్ర– సిద్ధవటం : సిద్ధవటం మండలం కడపాయపల్లె పెన్నా నది ఆను కొని ఉన్న ఎస్సీ కాలనీ పురవీధుల్లో ఇటీవల కురిసిన వర్షాలు కారణంగా పలు రహదారిలో దిబ్బలు ప్లాస్టిక్ వంటి పదార్థాలు చెత్త పేరకపోవడంతో ఆ ప్రాంతవాసులు ఆవేదన వ్యక్తం చేశారు. ఒక ఒక పెన్నా నదిలో వరద పోటు మరోపక్క గ్రామంలో దోమల పోటు మా కాలనీ చుట్టూ అపరిశుభ్రత వేరు కొని పోయి ఉందని పెన్నా నిది వరద పోటు వల్ల దోమల దండయాత్ర మొదలైందని దీని ప్రభావం వల్ల విష జ్వరాలు సోకే ప్రమా దం ఉందని అధికారులు స్పందించి మా దళితవాడలో ఉన్న అపరిశుభ్రత ప్రాంతాలను తొలగించా లని కాలనీవాసులు తెలియజేశారు. గ్రామ పంచాయ తీ సెక్రెటరీ సెక్రటరీ సుదర్శన్ రెడ్డి వివరణ కోరగా వినాయక చవితి ఉత్సవాలు అయిపోయాక ఆ ప్రాం తాలను పరిశీలించి ప్రజలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా తగు చర్యలు తీసుకుంటామని తెలియజేశారు.

కొండకు దారేది

విశాలాంధ్ర–మదనపల్లె: అంగళ్ళు నుండి సి.టి.యం వెళ్లే రోడ్డు నుండి చిలకరాతి గుట్టకు పశువులదారి ఉన్నది. దాన్ని ప్రస్తుతం ఆక్రమించిన ప్రైవేటు వ్యక్తులు దారికి ఇరువైపులా దారికి అడ్డంగా రాతికూసాలతో ఇనుపకమ్మీ కంచె ఏర్పాటుచేసి పశువులకు,గొర్రెలకు దారి లేకుండా చేశారు. పూర్వమునుండి ఉన్న ఈ దారిని మూసి వేయడంతో పశువుల కాపరులకు ఇబ్బందిగా ఉందని అంటున్నారు.గత కొంతకాలంగా ఈ నిర్మాణపనులు జరుగుతున్నా మండల రెవెన్యూ అధి కారులు చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారు.పట్టా దారులకు సర్వేనంబర్ : 759/6 లో ని భూమిని దారకాస్తుపట్టా కొండే వసంత భర్త వెంకట్రమణ పేరున ఇవ్వగా రిటైర్డ్ ప్రభుత్వ ఉద్యోగి ఆ భూమిని ఆక్రమించి అందులో మొక్కలునాటి ముళ్ల కంచె వేసి దారిలేకుండా చేశారు.ప్రస్తుతం దారికి అడ్డంగా భవన నిర్మాణానికి అవసర మైన సామాగ్రి ని సమకూర్చుకున్నారు.

వీధి వీధికి వినాయక మండపాలు

విశాలాంధ్ర–సుండుపల్లి: మండల పురవీధులలో వినాయకమయ్య మండపాలతో సందడిగా మారింది మండల పరిధిలోని అన్ని గ్రామాల లో భక్తిశ్రద్ధలతో గణనాథునికి చిన్నంశెట్టిపల్లి గ్రామస్తులు ప్రత్యేక పూజలు చేశారు అలాగే మండల కేంద్రంలోని కార్తికేయ నగర్ లో కమిటీ కుర్రాళ్ళు,నిర్వాహ కులు ఆదివారం నుండి ప్రసాదాలతో పాటు అన్నదానం ఏర్పాటు చేశారు.

యువ కథా రచయిత వేంపల్లి షరీఫ్‌కు అభినందనలు

విశాలాంధ్ర–ప్రొద్దుటూరు: కేంద్ర సాహిత్య అకాడమీ యువ పురస్కార గ్రహీత వేంపల్లి షరీఫ్ రాసిన "ఆకుపచ్చ ముగ్గు" కథను పాఠ్యాంశముగా ఎంపిక చేయడం పట్ల కడప జిల్లా రచయితల సంఘం ప్రధాన కార్యదర్శి జింకా సుబ్రమణ్యం హర్షం ప్రకటిం చారు. బీఏ, బీకాం, బిఎస్సి, బిబిఏ చదువు తున్న విద్యార్థులకు మూడో సెమిస్టర్ కింద ఈ కథను ఎంపిక చేశారు. రావిశాస్త్రి వంటి ప్రసిద్ధ రచయితల తో పాటు రాయలసీమకు చెందిన వేంపల్లి షరీఫ్ రచించిన కథను ఎంపిక చేయడం ఎంతో సంతోషదాయకమన్నారు. జుమ్మా కథలతో ప్రసిద్ధుడైన షరీఫ్ ముస్లిం జీవితాల పై పలు కథలు రాసి సాహిత్య అకాడమి అవార్డుతో పాటు అనేక పురస్కారాలు పొంద డం కడప జిల్లాకు గర్వకారణం అన్నారు.

ఎర్రచందనం స్మగ్లర్లపై ఉక్కుపాదం

విశాలాంధ్ర-సిద్ధవటం : సిద్ధవటం మండలం అటవీ శాఖ పరిధిలో ఉన్న లంక మల్ల అభయారణ్యంలోని గొల్లపల్లె బీట్ తాపల రస్తా , ఏటిమడుగు నిమ్మకాయల బండ ఇతర సమస్యాత్మక ప్రదేశాలలో అటువిక్షేత్ర అధి కారిని కళావతి ఆధ్వర్యంలో శనివారం క్యూబిక్ నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఫారెస్ట్ అధికారిని కళావతి మాట్లాడుతూ కడప జిల్లా డీఎఫ్ఓ ఆదేశాలతో లంకమల్ల అడవుల్లో ఎర్రచందనం స్మగ్లర్ల కోసం కోసం క్యూబింగ్ నిర్వహించామని అటవీ సంపద తరలిపోకుండా అనువణువునా గాలింపు చర్యలు చేపడుతున్నామని ఆమె అన్నారు. అటువి ప్రాంతం ఆను కొని ఉన్న కొన్ని పల్లె ప్రాంతాల్లో కొత్త వ్యక్తులు సంచరిస్తే మాకు వెంటనే సమాచారం తెలపాలని ఫారెస్ట్ రేంజ్ అధికారి కళావతి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ రేంజర్ ఓబులేసు ఫారెస్ట్ సిబ్బంది పాల్గొన్నారు.

క్రీడాలు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయి

విశాలాంధ్ర-వేంపల్లి: క్రీడాలు మానసిక ఉల్లాసాన్ని, సంతోషాన్ని ఇస్తాయాని టిడిపి మండల ప్రధాన కార్యదర్శి మహమ్మద్ ఇనాయతుల్లా పేర్కొన్నారు. వినాయక చవితి పండుగను పురస్కరించు కుని ఆదివారం స్థానిక జిల్లా పరిషత్ బాలుర ఉన్నత ఆట స్థలంలో సిరిగిరెడ్డి దివాకర్ రెడ్డి జ్ఞాపకార్థం మినీ క్రికెట్ టోర్నమెంట్ ను. నాగిశెట్టి సునీల్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ మినీ క్రికెట్ టోర్నమెంట్ లో గెలుపొందిన క్రీడాకారులకు టిడిపి మండల ప్రధాన కార్యదర్శి మహమ్మద్ ఇనాయతుల్లా బహుమతులను అందజేశారు. ప్రతి రోజూ క్రీడాలు ఆడడంతో శారీరక, మానసిక ఒత్తిడి తగ్గుతుం దని చెప్పారు. క్రీడాలు వల్ల కూడ మంచి గుర్తింపు అనేది వస్తుందని చెప్పారు. ఈకార్యక్రమంలో మినీ టోర్నమెంట్ నిర్వాహకులు బాల వెంకటరెడ్డి, నాగిశెట్టి సునీల్, క్రీడాకారులు పాల్గొన్నారు.

వరద బాధితులకు సహాయం

విశాలాంధ్ర-రాయచోటి : రాయచోటి పట్టణం లోని హెల్పింగ్ హాండ్స్ బ్లడ్ ఆర్గనైజేషన్ అమానత్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యం లో విజయవాడ వరద బాధితులకు స్వయంగా సహాయం చేస్తున్నారు. అతలాకుతలం అయిన విజయవాడ ప్రజలకు తమ వంతు సహాయ సహకారాలు అందించేందుకు నడుం బిగించి ఇక్కడ నుంచి వెళ్లి ప్రజలకు అవసరమైన ఆహార పదార్థాలు పండ్లు బట్టలు అందజేశారు. ఇలాంటి విపత్కర పరిస్థితుల్లో ప్రజలకు సేవ చేయడం ఆత్మ తృప్తినిస్తుందని హెల్పింగ్ హాండ్స్ బ్లడ్ ఆర్గనైజేషన్ అమానత్ వెల్ఫేర్ సొసైటీ పేర్కొంది.

వరద బాధితులకు ఆర్థిక సాయం

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: విజయవాడ వరద బాధితుల సహాయార్థం లక్కిరెడ్డిపల్లె మండలానికి చెందిన ఎమ్ ఆర్ పి ఎస్ రాష్ట్ర కార్యదర్శి చెంచర్ల ఆంజనేయులు పట్టణంలోని మంత్రివర్యుల క్యాంపు కార్యాలయం నందు రాష్ట్ర రవాణా, యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి గారికి 10,000 రూపాయలు నగదును అందజేశారు. మంత్రివర్యులు మాట్లాడుతూ వరద బాధితు లకు తమ వంతు సహాయం గా లగ్గిరెడ్డిపల్లెకు చెందిన చెంచర్ల ఆంజనేయులు ఆర్థిక సహాయం అందజేయడం ఎంతో గర్వంగా ఉందన్నారు.

వాసు చొరవతోనే టీడీపీ కార్యాలయం ఏర్పాటు: బిటెక్ రవి

విశాలాంధ్ర-వేంపల్లి: తెలుగుదేశం పార్టీ కడప జిల్లా పార్లమెంటు అధ్యక్షులు ఆర్ శ్రీనివాస్ రెడ్డి అలియాస్ వాసు చొరవతోనే పులివెందుల పట్టణంలో టీడీపీ కార్యాలయం ఏర్పాటు చేయడం జరిగిందని పులివెందుల అసెంబ్లీ టీడీపీ ఇన్‌చార్జి బిటెక్ రవి తెలిపారు. వేంపల్లెలో శ్రీనివాసరెడ్డి జన్మదిన సందర్భంగా తెలుగుదేశం పార్టీ రాష్ట్ర మైనార్టీ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ ఎస్ ఎండి షబ్బీర్ ఆఫీసు యందు శ్రీనివాస్ రెడ్డి జన్మదిన సందర్భంగా తెలుగుదేశం పార్టీ పులివెందుల నియోజకవర్గం ఇంచార్జ్ మారెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి (బీటెక్ రవి) చేతుల మీదుగా కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా బీటెక్ రవి మాట్లాడుతూ ఇప్పటివరకు పులివెందుల నియోజక వర్గంలో తెలుగుదేశం పార్టీ ఆఫీస్ అంటూ ఏదీ లేదు అన్న విషయం వాసు గారికి బీటెక్ రవి గారు తెలియజేయడం తదుపరి పరిమాణాల దృశ్య అప్పటి కప్పుడు శ్రీనివాసులు రెడ్డి చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకువెళ్లి పులివెందల నియోజకవర్గంలో నాలుగున్నర కోట్ల వ్యయంతో తెలుగు దేశం పార్టీ కార్యాలయాన్ని ఏర్పా టు చేయడం జరిగింది అన్నారు పులివెం దుల నియోజకవర్గ వ్యాప్తం గా మన శ్రీనివాసులు రెడ్డి గారికి మన తెలుగుదేశం పార్టీ నాయకు లు కార్యకర్తలు ఆయనకు ఎంత రుణపడి ఉన్నామన్నారు. ఇలాంటి పుట్టిన రోజులు ఆయన మరెన్నో పుట్టినరోజులు తన కుటుంబ సభ్యులు తెలుగుదేశం పార్టీ నాయ కులు కార్యకర్తల మధ్య జరుపుకోవాలని బీటెక్ రవి కొనియాడారు ఈ కార్యక్ర మంలో వేంపల్లి మండల ఇన్చార్జ్ రామ మునిరెడ్డి కడప పార్లమెంట్ రైతు జిల్లా అధ్యక్షులు అన్నారెడ్డి బాల స్వామి రెడ్డి, కడప జిల్లా పార్లమెంటు ఉపాధ్యక్షులు బోరెడ్డి జగన్నాథ్ రెడ్డి పివి రమణ ఎన్ కృష్ణారెడ్డి ఎల్.వి.ఆర్ భాస్కర్ రెడ్డి గోటూరు నాగభూషణం మాజీ చైర్మన్ రాజన్న కల్లూరు వెంకటస్వామి వీరభద్ర షేక్ ఇలియాస్ భాస్కర్ శివయ్య దొంతు సుబ్బారావు నారాయణరెడ్డి నాగేష్ సంటేన్న మహ మ్మద్ గౌస్ కుమ్మరాంపల్లి భాస్కర్ రెడ్డి పాల్గొన్నారు.

స్టామ్ వాటర్ డ్రైనేజ్ పనులు మళ్లీ ప్రారంభం

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : కడప నగరంలో చిన్న చినుకు రాలితే చెరువును తలపించేలా రోడ్లపైకి నీళ్లు వచ్చి చేరుతున్నా యి. నగరంలో వర్షపు నీటిని బయటికి తీసుకెళ్లేందుకు వైసీపీ ప్రభుత్వం రూ. 69 కోట్ల తో స్టామ్ వాటర్ డ్రైన్స్ పనుల ను ప్రారంభించింది. రూ. 69 కోట్ల నిధులను 21 పనులుగా చేసి 53 కోట్ల రూపాయలకు అగ్రిమెంట్ కూడా పూర్తయ్యాయి. నగరంలో 4 స్టామ్ వాటర్ డ్రైన్ పనులను మొదలుపెట్టారు అందులో ముత్త రాజు పల్లి మీదుగా వెళ్లే ఒకటి దాదాపు పూర్తయింది. కోటిరెడ్డి సర్కిల్ నుండి ఆర్టీసీ బస్టాండ్ మీదుగా వెళ్లే డ్రైన్ పనులు ఆర్టీసీ గ్యారేజ్ వద్దకు రాగానే బిల్లులు కాలేదన్న నెపంతో పనులు ఆపేశారు ఆపిన పనులపై కమిషనర్ వై ఓ.నందన్ ను వివరణ కోరగా నగరంలో ఆగిపోయిన స్టామ్ వాటర్ డ్రైన్ పనులు దాదాపు 70 శాతం పూర్తి అయిన పనులు కాంట్రాక్టర్కు బిల్లులు పెండింగ్లో ఉన్నందున పనులు ఆపిన మాట నిజమేనని అయితే మేయర్ సురేష్ బాబు, కడప ఎమ్మెల్యే మాధవి రెడ్డి, కమలాపురం ఎమ్మెల్యే కృష్ణ చైతన్య రెడ్డి లు కాంట్రాక్టర్ తో మాట్లాడి బిల్లులు అంది స్తామని మాటివ్వడంతో కాంట్రాక్టర్ మిగులు పనులను పూర్తి చేసి త్వరలో అందిస్తానని తెలిపారు అన్నారు. ఇప్పటికే 100% పూర్తయిన ఏ వి ఆర్ స్కూల్ నుండి ముత్తురాసుపల్లి మీదుగా వెళ్లే డ్రైన్ పూర్తయినందున కనెక్షన్ ఇవ్వడం జరిగిందన్నారు ఇప్పుడు అక్కడ గతంలో చిన్నపాటి వర్షానికి. వర్షపు నీరు నిలబడి ప్రజలకు ఇబ్బందికరంగా ఉండేది అన్నారు. కనెక్షన్ ఇవ్వడంతో వర్షపు నీరు నిలవకుండా వెళుతుందన్నారు. ఎస్బిఐ కాలనీలో పెండింగ్ లో ఉన్న పనులు కూడా పూర్తిచేసి త్వరలో నగరంలో వర్షపు నీరు నిలవకుండా స్టామ్ వాటర్ డ్రైన్ ద్వారా బయటికి పంపుతామని తెలిపారు.

విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణను నిరసిస్తూ 10న రాస్తారోకో

విశాలాంధ్ర-రాయచోటి : ఆంధ్రప్రదేశ్ నకు తలమాని కంగా ఉన్న విశాఖ స్టీల్ ప్లాంటును ,కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చేస్తున్న ప్రైవేటీకరణ విధానాన్ని నిరసిస్తూ పదో తేదీ అన్నమయ్య జిల్లాలో చేపట్టిన రాస్తారోకో ఆందోళన కార్యక్ర మాన్ని జయప్రదం చేయాలని కార్మిక రైతు సంఘాల నాయకులు ప్రజలను కోరారు. రాయచోటి పట్టణం స్థానిక రెవెన్యూ కార్యాలయ సముదాయంలోని అంబేద్కర్ ఫ్లెక్సీ దగ్గర ఆదివారం రాస్తారోకో కార్యక్రమం కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఏ.రామానుజులు, రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి వంగిమల్ల రంగారెడ్డి విలేకరులతో మాట్లాడుతూ కేంద్రంలో మూడోసారి అధికారంలోకి వచ్చిన బిజెపి ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్ లోని విశాఖ స్టీల్ ప్లాంట్ను ప్రైవేటుకరణ చేయడానికి అంతర్యం ఏమిటి అని వారు ప్రశ్నించారు. ముఖ్యంగా ప్రైవేటీకరణ చేయడం దుర్మార్గమ ని తెలిపారు. సెంట్రల్ మినిస్టర్స్ వచ్చి ప్రైవేటీకరణ చేయం వాటి అభివృద్ధికి కృషి చేస్తామని తెలిపారు. నిరుద్యోగం ఎక్కువుగా ఉన్న రాష్ట్రంలో పరిశ్రమలు మరిన్ని తెచ్చి నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించాల్సిన ప్రభుత్వం ఉన్న పరిశ్రమలు మూసి వేయడం అన్నారు. 45 రోజుల్లో పరిష్కరిస్తా మని చెప్పి ఇప్పటికీ మూడు నెలలు కావస్తున్న వాటి స్థితిగతులు గురించి ఆలోచన చేయక పోవడం బాధాకరమని తెలి పారు. విశాఖ స్టీల్ ప్లాం టుకు వేల మంది రైతులు భూములు ఇచ్చారన్నారు. 32 మంది ప్రాణాల బలిదానం త్యాగం అని గుర్తు చేశారు. ఇలాంటి స్టీల్ ప్లాంట్ ను ఆదుకొని ప్రైవేటీకరణ ఆలోచన విరమింప చేసుకోవాలని 10వ తేదీ జరుగు ధర్నా కార్యక్రమంలో కార్మిక కర్షకులు ఉద్యోగ, నిరుద్యోగులు ప్రజలు వ్యాపస్తులు ప్రజస్వామ్య వాదులు విద్యార్థులు మహిళలు అందరూ పెద్ద ఎత్తున పాల్గొ ని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్ర మంలో సీఐటీయూ జిల్లా కోశాధికారి టీ.హరిశర్మ, సీఐటీ యూ జిల్లా కార్యదర్శి డి.భాగ్యలక్ష్మి, ఉపాధ్యక్షుడు ఏవి రమ ణ, రైతుసంఘం జిల్లా ఉపాధ్యక్షుడు కె.నాగబసిరెడ్డి, బివి రమణ, ఏఐటీయుసి జిల్లా అధ్యక్షుడు యన్.శ్రీనివాసులు, సీఐటీయూ నాయకులు డి.విజయమ్మ, మాధవయ్యలు పాల్గొన్నారు.

జువైనెల్ హోంలో అన్నదానం

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : తెలుగు దేశం పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు, కడప జిల్లా అధ్యక్షులు (శ్రీనివాస రెడ్డి (వాసన్న) జన్మదినం సందర్భంగా 29 వ డివిజన్ ఇంచార్జ్ మహమ్మద్, 30 వ డివిజన్ ఇం చార్జ్ జియాఉద్దీన్,31 వ డివిజన్ ఇంచార్జ్ నాయబ్, 36 వ డివిజన్ ఇంచార్జ్ ఫారుఖ్ ల ఆధ్వర్యంలో నగరంలోని జువైనెల్ హోం లోని బాలురకుఅన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో నగర పార్టీ అధ్యక్షుడు శివ కొండారెడ్డి,మాజి కార్పొరేటర్ జాకిర్, డాక్టర్ నాజిమొద్దీన్, నాలుగు డివిజన్ ల బూత్ ఇంచార్జ్ లు తెలుగుదేశం కార్యకర్త లు వాసన్న గారి అభిమానులు జువైనెల్ హోం సిబ్బంది పాల్గొన్నారు.

భక్తులకు అన్నదానం

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : కడప నగరంలో 9వ డివిజన్ లో తెలుగుదేశం పార్టీ నాయకులు గౌరీ, అంజి,బాల,శ్రీను లా ఆధ్వర్యంలో ఆదివారం వినాయక చవితి పురస్కరించుకుని వచ్చిన భక్తులకు అన్న ప్రసాదాలు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి జనసేన నాయకులతో అన్నదానం చేయించడం సంతోషంగా ఉందని జనసేననేతలు జీవి. రమణ,మాలే శివ లు పాల్గొని అన్నప్రసాదాలు భక్తులకు అందజేశారు. ఇటువంటి కార్యక్రమాలలో ఆహ్వానించి భక్తులకు అన్నప్రసాదాలు అందించడం ఆనందాన్ని ఇచ్చిందని వారు తెలిపారు. వినాయక చవితి ఉత్సవాలు అత్యంతవైభవంగా నిర్వహిస్తున్నట్లు నిర్వా హకులు తెలిపారు. ఆయన మునుముందు గా చేపట్టే కార్యక్రమాలలో మేముసైతం తోడుగా ఉంటామన్నారు.ప్రతి ఒక్కరు సామాజిక బాధ్యతతో విజయవాడ ముంపు వాసులకు సహాయ సహకారాలు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున భక్తులందరూ పాల్గొన్నారు.

వెలిగల్లులో నిమజ్జనం నిషేధంపై హర్షం

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: గాలివీడు మండలంలోని వెలిగల్లు జలాశయంలో వినాయకుడి విగ్రహాలు నిమజ్జనం చేయ డాన్ని జలవనరుల శాఖ అధికారులు నిషే ధం పట్ల రాయచోటి మండల లీగల్ సర్వీసెస్ అథారిటీ మాజీ సభ్యులు యర్రప రెడ్డి విశ్వనాథరెడ్డి ఆదివారం హర్షం వ్యక్తం చేశారు. అన్నమయ్య కేంద్రమైన రాయ చోటి పట్టణానికి వెలిగల్లు జలాశయంలో నుంచి సరఫరా చేస్తున్న త్రాగు నీరు కలుషితం కాకుండా ఆధికారులు చర్యలు తీసుకోవ డం అభినందనీయమని, సకల జీవులకు ప్రాణాధారమైన జలవనరులు విషతుల్యం కాకుండా ఉండడానికి మంచి నిర్ణయం తీసుకోవడం సంతోషంగా ఉందని ఆయన తెలిపారు.

నిమజ్జనానికి పోలీసుల సూచనలు పాటించాలి : ఎస్ఐ

విశాలాంధ్ర - బ్రహ్మంగారి మఠం : మండల పరిధిలోని గ్రామాల వారీగా నెలకొల్పిన వినాయక విగ్రహాల కమిటీ వారికి తెలియజేయడమేమనగా నిమ జ్జన కార్యక్రమం చీకటి పడే సమ యానికంటే ముందే వీలైనంత త్వరగా ముగించు కోవాలి గ్రామాలలో వినాయ కుని ఊరేగింపు సమయంలో విద్యుత్ వైర్లను గమనించుకుంటూ ఊరేగింపు సాగాలి ఊరేగింపు సమయంలో డిజెలకు పర్మిషన్ లేదు ఊరేగింపు సమయంలో ట్రాఫిక్కు అంతరాయం కలగకుండా చూసుకోవాలని ఎస్సై, చంద్రశేఖర్ సూచించారు. నిమజ్జనానికి బ్రహ్మ సాగర్ డ్యాం లోకి వెళు న్నప్పుడు పిల్లలను, వృద్ధులను ,మహిళల ను వెంటపెట్టుకొని రాకూడదన్నారు. నిమజ్జనం పూర్తయిన తర్వాత మీ యొక్క వాహనాలను తిరిగి తెలుగు గంగ ఎడమ కాలువ మీదుగా రెసిడెన్షియల్ స్కూల్ మీదుగా వెళ్ళాల న్నారు.ఒంటుంది కావున నిర్వాహకులు పోలీసు వారికి సహకరించాలన్నారు.

వినాయక చవితి వేడుకల్లో పాల్గొన్న సుగవాసి

విశాలాంధ్ర - రాజంపేట: వినాయక చవితి సంద ర్భంగా ఆదివా రం రాజంపేట టౌన్ పరిధిలో అమ్మవారి శాల దగ్గర శ్రీ రాఘవేంద్ర వైశ్యా యూత్ ఏర్పాటుచేసిన వినాయకుని మండ పాన్ని సందర్శించి స్వామివారి దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం శాంతినగర్ యూత్ ఏర్పాటుచేసిన వినాయకుడి మండపానికి సందర్శించి స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన రాజంపేట తెలుగుదేశం పార్టీ అసెంబ్లీ ఇంచార్జ్ గౌరవ శ్రీ సుగవాసి బాలసుబ్రమణ్యం.అనంతరం శాంతినగర్ లో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొని ఆదిత్యాన్ని స్వీకరించారు. అనంతరం జిల్లా లీగల్ సెల్ అధ్యక్షుడు లక్ష్మీనారాయణ ఇంటిలో ఏర్పాటు చేసినటువంటి విందు కార్యక్రమంలో పాల్గొని వారి ఆదిత్యాన్ని స్వీకరించారు.ఈ సందర్భంగా అమ్మవారి శాల పండితులు, శ్రీ రాఘవేంద్ర వైశ్య యూత్, శాంతినగర్ యూత్ శ్రీ సుగవాసి బాలసుబ్రమణ్యం గారిని శాలువాలు పూలమాలతో ఘనంగా సత్కరించి స్వామివారి తీర్థప్రసాదాలను మరియు జ్ఞాపకను అందజేశారు.ఈ కార్యక్రమంలో ముందుగా అమ్మవారి శాల కమిటీ ఆహ్వానం మేరకు విచ్చేసిన సుబ్రహ్మణ్యంను మేళ తాళాలతో బాణసంచా పేలుస్తూ ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో గీతాంజలి రమణ, డాక్టర్ సుధాకర్, డాక్టర్ నవీన్, వెంకటేశ్వర నాయుడు, సంజీవ నాయుడు, చంద్రమౌళి, నరసింహులు, రమేష్, వెంకటసుబ్బయ్య,మరియు కమిటీ అధ్యక్షులు,భక్తులు మరియు టీడీపీ, జనసేన, బిజెపి పార్టీల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

భార్య కాపురానికి రాలేదని భర్త ఆత్మహత్యాయత్నం

విశాలాంధ్ర- మదనపల్లి : భార్య కాపురానికి రాలేదన్న మనస్తాపనతో పురుగుమందు తాగి భర్త ఆత్మహత్యకు ప్రయత్నించిన ఘటన గుర్రంకొండ మండలంలో ఆదివారం వెలుగు చూసింది. పోలీసుల వివరాల మేరకు.. గుర్రంకొండ మండలం, ఎల్లుట్ల గ్రామం, కల్లూరుపల్లెకు చెందిన రైతు శ్రీనివాసులు(46) భార్య లక్ష్మి నాలుగు రోజుల క్రితం భర్తతో గొడవపడి పుట్టింటికి వెళ్లింది. కాపురానికి రావాలని భార్యను భర్త కోరినా ఆమె రాలేదు. దీంతో మనస్తాపానికి గురైన శ్రీనివాసులు పురుగు మందు తాగాడు. కుటుంబీకులు గమనించి బాధ్యత నిసికచ కోసం వెంటనే మదనపల్లి జిల్లా ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ఆస్పత్రి అత్యవసర విభాగం డాక్టర్లు పరీక్షించి మెరుగైన వైద్యం అందించారు. కాక బాధ్యతని పరిస్థితి విషమంగా ఉందని డాక్టర్లు తెలపడంతో వెంటనే అతన్ని బెంగళూరుకు తరలించారు. కేసు దర్యాప్తులో ఉందని గుర్రంకొండ పోలీసులు తెలిపారు.

వరద బాధితులకు విరాళాలు సేకరణ

విశాలాంధ్ర- రాయచోటి : విజయవాడ వరద బాధితులకు విరాళా లు సేకరించి తోడుగా నిలుద్దామని ప్రయివేట్ విద్యాసంస్థల రాష్ట్ర జెఏసి కన్వీనర్ డా.పి. మదన మోహన్ రెడ్డి, ఎస్‌డిహెచ్ ఆర్ విద్యాసంస్థల అధినేత హరినాధరెడ్డి, స్కూల్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ సుధాకర్‌రెడ్డి, దివ్యతేజ స్కూల్ ప్రెసిడెంట్ నాగేశ్వర్‌రావు తదితరులు కోరారు. రాయచోటి పట్టణం ఎగువ అబ్బవరం సమీపంలోని అర్చన విద్యాసంస్థల యందు ఏర్పాటు చేసిన సమావేశంలో ప్రయివేట్ విద్యాసంస్థల జెఏసి ఆధ్వర్యంలో వరద బాధితుల సహాయార్థం విరాళాలు సేకరించి బాధితులకు అందచేయాలని నిర్ణ యించారు. ఈ సందర్భంగా పలువురు కరెస్పాండెం ట్లు మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా ప్రయివేట్ విద్యాసంసంస్థల ఆధ్వర్యంలో వరద బాధితుల కోసం డబ్బులు, బియ్యం, బట్టలు, ఆహారం తదితర వస్తువులను విరాళాల సేకరణ కార్యక్రమం ప్రారంభ మయిందని, రాయచోటి ప్రాంతంలో కూడా విరాళా లు సేకరించి మూడు రోజుల్లో పూర్తి చేసి బాధితులకు అందచేద్దామ న్నారు. ఇందుకు అన్ని ప్రయివేట్ విద్యాసంస్థలలో పనిచేస్తున్న ప్రిన్సిపాల్స్, హెడ్ మాస్టర్లు, అధ్యాపకులు, ఉపాధ్యాయులు, నాన్ టీచింగ్ స్టాఫ్ తదితర సిబ్బంది అంత సమిష్టిగా విరాళాలు ఇవ్వడమే కాకుండా ప్రజలు, దాతల నుంచి విరాళాల సేకరణలో కూడా పాల్గొనాలని ఆయన కోరారు. వరద బాధితులకు విరాళాల సేకరణకు తమ వంతు సహకరి స్తామని ప్రయివేట్ విద్యాసంస్థల యాజమాన్యాలు, కరెస్పాండెంట్‌లు తెలిపాయి. ఈ కార్యక్రమంలో ఎస్‌డిహెచ్ఆర్ విద్యాసంస్థల అధినేత హరినాధరెడ్డి, వీరభద్ర కళాశాల రాజశేఖర్, స్కూల్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ సుధాకర్‌రెడ్డి, కరస్పాండెంట్‌లు వెంకట్రామిరెడ్డి, ప్రభాకర్, సురేంద్ర, జాఫర్, రఘు తదితరులు పాల్గొన్నారు.

అట్లూరుకి రెగ్యులర్ తహసీల్దార్ వచ్చేనా?

విశాలాంధ్ర -అట్లూరు: కడప జిల్లా, బద్వేల్ రెవెన్యూ డివిజన్, అట్లూరు మండలం ప్రజల సమస్యల పరిష్కారంలో రెవిన్యూ శాఖకు దగ్గర సంబంధం ఉంటుం ది. నిత్యం పేదవాడు కూడా రెవె న్యూ కార్యా లయానికి వెళ్తుంటారు. ముఖ్యంగా అట్లూరు మండలా నికి రెగ్యులర్ తహసిల్దార్ లేక ప్రజల సమస్యల పరిష్కారంలో తీవ్ర ఆలస్యం జాప్యం జరుగుతుందని ప్రజలు ఆరోపిస్తున్నారు. ఇక్కడ పనిచేస్తున్న డిప్యూటీ తహసిల్దార్ కు ఇంచార్జ్ తహసిల్దార్ గా (ఎఫ్ఏసి) ఇచ్చిన రెవిన్యూ పరమైన కొన్ని పనులు కొంత జాప్యం జరుగుతున్నాయని విమర్శలు వస్తున్నాయి. మండలా నికి వెన్నెముకగా తహసిల్దార్ ఉండడం అలాంటి తహసిల్దార్ లేకపోవడంతో మండలంలోని నల్లాయిపల్లి భూములు కబ్జాకు గురవుతున్నప్పటికీ అటువైపు దృష్టి సారించకపోవడంతో కొన్ని రకాల విమర్శలు ప్రజలు చేసు న్నారు. అట్లూరు మండలానికి తహసిల్దార్ నియమించక పోవ డం ఎన్డీఏ ప్రభుత్వం ఆంతర్యం ఏమిటని పలువురు చర్చించుకుం టున్నారు. తక్షణమే జిల్లా కలెక్టర్ శివశంకర్ గారు అట్లూరు మండలానికి రెగ్యులర్ తహసిల్దారు ను నియమించి ప్రజల సమస్యల పరిష్కారానికి మార్గం చూపుతారని ప్రజలు ఆశిస్తున్నారు.

తినుబండారాల్లో కల్తీ జోరు!

(మొదటి పేజీ తరువాయి) వస్తున్నాయి. టీ హోటల్ చుట్టూ మురికి నీరు తాగి పడేసిన కప్పులు ఈగలు దోమలు కుక్కలు సంచరిస్తున్నాయి. హోటల్లో కల్తీ ఆహారానికి సంబంధించి పరీక్షించే ల్యాబ్‌ల కొరత కూడా ఉంది రాష్ట్ర విభజనకు ముందు హైదరాబాదులో ల్యాబ్ సౌకర్యం ఉండేది. ప్రస్తుతం విశాఖపట్నంలో ల్యాబ్ ఏర్పాటు జరుగుతున్నది కొత్త రాష్ట్రం ఏర్పడిన తర్వాత ఆహార కల్తీని పరీక్షించే అవకాశాలు తక్కువగా ఉన్నాయి. ఆహార కల్తీకి సంబంధించిన ల్యాబ్ ఏర్పాటు చేసే విషయంలో గత ప్రభుత్వం ఈ ప్రభుత్వం పూర్తిగా నిర్లక్ష్యం చేశాయన్న విమర్శలు ఉన్నాయి. టేస్టింగ్ సాల్ట్ వాడకం రాయచోటి పట్టణంలో అధికంగా ఉన్నట్లు ప్రజలు ఆరోపిస్తున్నారు. ప్రపంచవ్యాప్తంగా అత్యంత ప్రమాదకరమైన వాటిలో గుర్తింపుగా టేస్టింగ్ సాల్ట్‌ను అన్ని ప్రాంతాల్లో నిషేధించారు. అయితే రాయచోటి పట్టణంలో పలు ఫాస్ట్ ఫుడ్ సెంటర్లో న్యూడిల్స్ తయారీ బిర్యానీ సెంటర్లలో రుచి కోసం టేస్టింగ్ సాల్ట్ విపరీ తంగా ఉపయోగిస్తున్నారు. దీనివల్ల అనేక ప్రమాదక రమైన జబ్బులు వచ్చే అవకాశం ఉందని వైద్యులు హెచ్చరిస్తున్నారు. వీటిని అదుపు చేయాల్సిన ఫుడ్ ఇన్‌స్పెక్టర్లు ముడుపులు తీసుకుని చూసి చూడనట్లు ఉన్నారని విమర్శలు ఉన్నాయి. అంతేకాకుండా మరికొన్ని ప్రమాదకరమైన కలర్లను ఆహార పదార్థాలలో ఉపయోగిస్తున్నారు. వాటిని అధికారులు నియంత్రించక పోవడం వల్ల అన్నిచోట్ల వాడకం అధికమైపోయింది. వేసవికాలంలో బండ్లపై విక్రయించే జ్యూసుల్లో శుద్ధి జలాలను ఉపయోగించడం లేదు. వాటిలో వేసే పండ్లు కుళ్ళి పోయినవి అందులో కలిపి ఇక్కడ ఇస్తున్నారు. వినియోగదారులు వీటన్నిటిని గుర్తించకుండా వీధుల్లో విక్రయించే ఆహార పదార్థాలను అధికంగా వాడడం వల్ల అనేక జబ్బులకు గురవుతున్నారు. క్యాన్సర్‌తో పాటు ఇతర ప్రమాదకరమైన రోగాలు అంటుకుం టున్నాయి. కలుషిత ఆహారం కారణంగా అమ్మాయిలు తక్కువ వయసులోనే పెద్దమనుషులవుతున్నారు అభం శుభం తెలియని చిన్నారులు తీవ్ర అనారోగ్యాలకు గురవుతున్నారు. ఒకవైపు కల్తీ ఉండగా మరోవైపు రోడ్లమీద ఎక్కడపడితే అక్కడ స్ట్రీట్ ఫుడ్ తయారు చేసి విక్రయిస్తున్నారు మురికి కాలువల పైన బిర్యాని, ఇడ్లీ ఇతర టిఫిన్ సెంటర్లు ఇబ్బడి ముబ్బడిగా అమ్ముతున్నారు. నాణ్యమైన ఆహారాన్ని విక్రయించే విషయంపై తనిఖీలు లేకపోవడం కారణంగా వందల సంఖ్యలో కొత్త కొత్త హోటళ్లు వెలుస్తున్నాయి. ప్రముఖ హోటల్లో సైతం ఆహార కల్తీ నిరోధక శాఖ తనిఖీలను నిర్వహించిన పరిస్థితి లేకపోయింది. దీనిపై ఉన్నతాధికారులు పూర్తిస్థాయిలో సమీక్షించి ప్రజల ఆరోగ్యాన్ని కాపాడాల్సిన అవసరం ఉంది. అదనపు సిబ్బందిని ఆహార కల్తీ శాఖకు బదిలీ చేసి వారి ద్వారా పరిరక్షణ బాధ్యత చేపట్టే విధంగా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. అలాగే జిల్లాలో హోటల్లు ఫాస్ట్ ఫుడ్ సెంటర్లు ఇతర ఆహార విక్రయ కేంద్రాలు పెరుగుతున్నాయి. వాటికనుగుణంగా ప్రభుత్వం ఫుడ్ ఇన్స్పెక్టర్లను నియమించకపోవడం తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయి. ప్రజల ఆరోగ్యాన్ని కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉంది.

టెంపో ఢీకొని రైతు దుర్మరణం

విశాలాంధ్ర -మదనపల్లి : టెంపో ఢీకొని రైతు దుర్మరణం చెందిన విషాద కర సం ఘటన మదనపల్లి మండలంలో ఆదివారం రాత్రి జరిగింది. మదనపల్లి తాలూకా శ్రీ కళా వెంకటరమణ కథనం మేరకు.. మండలంలోని వేంపల్లికి చెందిన రామ్మోహన్ 45 సొంత పని మీద బైకులు మదనపల్లికు వచ్చాడు. పని ముగించుకునే తిరిగి స్వగ్రా మానికి బైకులో వెళుతుండగా మార్గమధ్యం లోని బెంగళూరు రోడ్డు చిప్పిలి వద్ద, టెంపో ఢీకొని అక్కడికక్కడే రామ్మోహన్ దుర్మరణం చెందాడు. ఘటన సమాచారం అందుకున్న సిఐ సంఘటన స్థలానికి చేరుకొని పరిశీ లించి పంచనామా అనంతరం పోస్టుమార్టం కోసం జిల్లా ఆస్పత్రిలోని మార్చు రీకి తరలించారు. ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు.

ఘనంగా వినాయక చవితి ఉత్సవాలు

విశాలాంధ్ర- అట్లూరు: వినాయక చవితి పండుగ సందర్భంగా మండలం లోని అట్లూరు క్రాస్ రోడ్ సోమశిల పునరావాస కాలనీ ఎగువపల్లి లో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు బైరగాని.పరమేష్ యాదవ్, సతీమణి కస్తూర్బా గాంధీ బాలి కల పాఠశాల చైర్మన్ సుబ్బమ్మ లు ఆదివారం వినాయ కుడిని దర్శించుకున్నా రు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న రోజుల్లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ఎటువంటి విపత్తులు జరగకుండా ప్రజలు సోదర భావం తో మెలగాలని సుఖసంతోషాలతో ఉండాలని ప్రత్యేక పూజలు చేశారు.ఆంధ్ర రాష్ట్ర ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆశయాలతో రాష్ట్రాన్ని అభివృద్ధి పథకంలో నడపాలని పరమేష్ యాదవ్ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కసిరెడ్డి వెంకటసుబ్బారెడ్డి, పల్లె సుబ్బారెడ్డి, పోలు రామకృష్ణారెడ్డి,కాసల బైలర్ ఐవారయ్య, ఒంటేరు నాగ ముని, ఒంటేరు మునయ్య, తోడేటి రాజా, ఒంటేరు మల్లికార్జున, సుబ్బరాయుడు, శివ , ఒంటేరు కౌశిక్ , సిద్దయ్య, బైరగాని.వరుణ్ తదితరులు పాల్గొన్నారు.

..దోపిడీపై ఆరా!

(మొదటి పేజీ తరువాయి) సంపదను కాపాడాలని ప్రతి ఒక్కరు కోరుకుంటున్నారు. ఇదిలా ఉండగా ఎంత మంది ఏకమైనప్పటికీ తమ వ్యవహారాలకు అడ్డుకట్ట వేయలేరని సదరు వ్యక్తులు బాహాటంగానే వ్యాఖ్యానిస్తు న్నట్లు కూడా సమాచారం. అయితే ఉన్నతాధి కారులు, ప్రభుత్వ పెద్దలు ఏవిధంగా వ్యవహరిస్తారో వేచిచూడాల్సి ఉంది.

డీసీసీ అధ్యక్షురాలిగా తొలి మహిళ విజయజ్యోతి

సిటీ ప్రెసిడెంట్‌గా అఫ్జల్‌ఖాన్..రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా అలీఖాన్

విశాలాంధ్ర-కడప కలెక్టరేట్ : కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలిగా విజయజ్యోతి, నగర అధ్యక్షుడుగా అఫ్జల్‌ఖాన్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా పఠాన్ అలీఖాన్‌ను నియమిస్తూ కాంగ్రెస్ అధిష్టానం ఆదేశాలు జారీ చేసింది. జిల్లాలో మొట్టమొదటిసారిగా మహిళను నియమించడం ఇదే మొదటిసారి అని పలువురు కాంగ్రెస్ శ్రేణులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. అదేవిధంగా నగర అధ్యక్షులుగా అసెంబ్లీ ఎన్నికల్లో కడప స్థానానికి పోటీ చేసిన అఫ్జల్‌ఖాన్‌ను నియమించారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా గత 20సంవత్సరాలుగా పార్టీకి విధేయుడుగా ఉండి సేవలు చేస్తున్న పఠాన్ అలీఖాన్‌ను నియమించారు. ఈ సందర్భంగా వారు పార్టీ హైకమాండ్ నాయకులతో పాటు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు వైఎస్ షర్మిలకు కృతజ్ఞతలు తెలిపారు. షర్మిల ఆధ్వర్యంలో రాష్ట్రంతో పాటు జిల్లా కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేస్తామని త్వరలో పార్టీలో వివిధ విభాగాలకు నాయకులను నియమించి వచ్చే ఎన్నికల్లో రాహుల్‌గాంధీని ప్రధానిని చేయడానికి శాయశక్తులా కృషి చేస్తామని వారు వివరించారు.

వినాయకచవితి వేడుకల్లో ఎమ్మెల్యే షాజహాన్ బాషా, పసుపులేటి చలపతి

విశాలాంధ్ర-మదనపల్లి :వినాయక చవితి వేడుకల్లో మదనపల్లె ఎమ్మెల్యే షాజహాన్ బాష పాల్గొని గణపతి దేవుని ఆశీస్సులు పొందారు. దేవళం వీధి, కృష్ణానగర్, నీరు గట్టువారి పల్లె, ప్రశాంత్ నగర్, ఆర్య వైశ్య హాస్టల్, రామాలయం వీధి, సొసైటీ కాలనీ తదితర ప్రాంతాల్లో నెలకొల్పిన వినాయక విగ్రహాలను శని, ఆదివారాల్లో దర్శించుకున్నారు. ఉత్సవ కమిటీ సభ్యులు పుష్పగుచ్ఛం అందజేసి, శాలువాతో ఘనంగా సత్కరించారు. అదేవిధంగా ప్రత్యేక పూజలు నిర్వహించి, తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వినాయక చవితి వేడుకలను మదనపల్లి పట్టణం, గ్రామీణ ప్రాంతాల్లో ప్రతి ఏడాది అత్యంత వైభవంగా నిర్వహించుకోవడం ఆనవాతీ అన్నారు. ఈ ఏడాది వివిధ ప్రాంతాల్లో ఏర్పాటుచేసిన బొజ్జ గణపయ్యలు ప్రత్యేకంగా ఆకట్టుకుంటున్నాయన్నారు. ఇక్కడ అన్ని మతాలవారు కలిసిమెలిసి పండుగలను జరుపుకుంటూ మత సామరస్యాన్ని ప్రదర్శించడం అద్భుతమని కొనియాడారు. ఆ గణేశుడు ఆశీస్సులతో వర్షాలు బాగా కురిసి పంటల సమృద్ధిగా పండి, వ్యాపారాలు చక్కగా జరిగి ప్రజల సుఖసంతోషాలు, అష్టైశ్వర్యాలతో జీవించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

ప్రశాంత వాతావరణంలో గణేష్ నిమజ్జనం చేయాలి-పోలీసు అల్టిమేటం

విశాలాంధ్ర-పీలేరు: పీలేరు పట్టణంలో సోమవారం గణేష్ నిమజ్జనం సందర్భంగా ప్రశాంత వాతావరణంలో ఆహ్లాదకరంగా, భక్తిశ్రద్ధలతో పీలేరు పట్టణంలోని గణేష్ విగ్రహాల కేంద్రాల నిర్వహకులు ఆనందోత్సవాలతో గణేష్ నిమజ్జనం చేయాలని పీలేరు పోలీసులు అల్టిమేటం చేశారు. ఈ సందర్భంగా ఆదివారం పోలీస్ సర్కిల్ ఇన్స్పెక్టర్ కార్యాలయంలో ఇంచార్జ్ డిఎస్పి సుధాకర్, ఇంచార్జి సీఐ.రెడ్డి శేఖర్ రెడ్డి, పీలేరు అర్బన్ ఎస్సై బాలకృష్ణ నాయుడు ఆధ్వర్యంలో విలేకరుల సమావేశాన్ని ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గణేష్ నిమజ్జనం సందర్భంగా ఊరేగింపుగా గణేష్ విగ్రహాలు తీసుకొని వచ్చేటప్పుడు మహిళలకు, ముఖ్యంగా పిల్లలకు ఎటువంటి ఆటంకాలు లేకుండా గణేష్ విగ్రహాలను తిలకించడానికి గణేష్ ఉత్సహ కమిటీ సభ్యులు,గణేష్ కేంద్రాల నిర్వాహకులు తోడ్పడాలని కోరారు. అలాగే ఎక్కడైనా ఘర్షణలు పడినా కోడిగుడ్లు విసురుకున్నా పెద్ద ఎత్తున బాణాసంచా కాల్చిన చట్టరీత్య చర్యలు తీసుకుంటామని అన్నారు. అలాగే పీలేరు పట్టణంలో ఎల్బీఎస్ రోడ్డు నందు హైవే బ్రిడ్జి నిర్మాణం జరుగుతున్న నేపథ్యంలో కొన్ని కీలక నిర్ణయాలను తీసుకొని ఆయా శాఖల అధికారులు కూడా తెలియజేశామని పేర్కొన్నారు.గణేష్ నిమజ్జనం సందర్భంగా భారీ బందోబస్తు ఏర్పాట్లు చేశామని వారు ఈ సందర్భంగా తెలిపారు.

నిమజ్జనం సందర్భంగా బస్సు రూట్ లలో మార్పులు

విశాలాంధ్ర-పీలేరు: నేడు సోమవారం పీలేరు పట్టణంలో గణేష్ నిమజ్జనం సందర్భంగా బస్సు రూట్‌లలో మార్పులు ఉన్నాయని పీలేరు అర్బన్ ఎస్సై బాలకృష్ణ నాయుడు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మదనపల్లె నుండి తిరుపతికి పోయే బస్సు సర్వీసులు మదనపల్లె రైల్వే బ్రిడ్జి వైపు నుంచి బైపాస్ మీదుగా వయా బోడుంపల్లి నుంచి కోటపల్లి మీదుగా తిరుపతికి వెళుతాయని, తిరుపతి నుంచి మదనపల్లికి వచ్చే బస్ సర్వీసులు కోటపల్లి మీదుగా బైపాస్ నుంచి మదనపల్లె రైల్వే స్టేషన్ వైపు ఉన్న జాతీయ రహదారికి చేరుకొని మదనపల్లి కు చేరుకుంటాయని తెలిపారు.గణేష్ నిమజ్జనం సందర్భంగా ట్రాఫిక్‌కు ఎటువంటి అంతరాయం లేకుండా ప్రయాణికులు, ప్రజలకు ఇబ్బందులు కలగకుండా ఈ నిర్ణయాలు తీసుకోవడం జరిగిందని ప్రయాణికులు ప్రజలు ఈ మార్పులను గమనించి ప్రయాణం చేయాల్సి వస్తుందని పీలేరు అర్బన్ ఎస్సై బాలకృష్ణ నాయుడు తెలిపారు.

వరదలను జాతీయవిపత్తుగా ప్రకటించాలి

సీనియర్ కాంగ్రెస్ నాయకులు తులసిరెడ్డి

విశాలాంధ్ర-కడప కలెక్టరేట్ : విజయవాడ విపత్తును జాతీయ విపత్తుగా ప్రకటించి తక్షణం కేంద్ర ప్రభుత్వం రూ.5వేల కోట్లు విడుదల చేసి రాష్ట్రాన్ని ఆదుకోవాలని మాజీ రాజ్యసభ సభ్యులు, సీనియర్ కాంగ్రెస్ నాయకుడు నర్రెడ్డి తులసీరెడ్డి కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జిల్లాలో కొత్తగా ఎంపికైన జిల్లా అధ్యక్షురాలు విజయజ్యోతి, నగర అధ్యక్షులు అఫ్జల్‌ఖాన్‌లను అభినందించారు. జిల్లా కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి కృషి చేయాలని ఆయన పేర్కొన్నారు. ఆదివారం డీసీసీ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ విజయవాడ నగరం రాష్ట్రానికి గుండెకాయ లాంటిదని విజయవాడ దుఃఖదాయని అయిన బుడమేరు వరద వలన తీవ్రంగా దెబ్బతిందని మళ్లీ కోలుకోవాలంటే కేంద్రం ఉదారంగా ఆదుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఖరీఫ్ సీజన్ ముగింపుదశకు చేరుకున్నందున రైతులు అన్నదాత సుఖీభవ పథకం అమలు కోసం ఎదురుచూస్తున్నారని ప్రతి రైతు కుటుంబానికి 20వేలు రూపాయలు ఈ పథకం కింద ఇస్తామని టీడీపీ ఎన్నికల మేనిఫెస్టోలో పేర్కొందని అమలు పరచాలన్నారు. కడప-రేణిగుంట జాతీయ రహదారి ప్రధానమైన దని ఈ రహదారిని చెన్నై-ముంబై మహానగరాలకు అనుసంధానం చేశారన్నారు. ఈ రహదారి నిర్మాణానికి 22 54 కోట్లతో 122 కి.మీ. పొడవున నాలుగు వరుసల రహదారి 2023 అక్టోబ రులో టెండర్లు పూర్త య్యాయని వివరించారు. 11 నెలలు అయినా ఇంకా పనులు మొదలు పెట్టలేదని అటవీ భూముల సమస్యలు తక్షణం పరిష్కరించి రహదారి నిర్మా ణానికి ముందడుగు వేయాలన్నారు. బెంగుళూరు నూతన రైల్వే మార్గాన్ని పునరుద్ధరిస్తూ పనులను వేగవంతంగా చేసి జిల్లావాసుల కోరికను నెరవేర్చాల్సిన అవసరం ప్రభుత్వాలపై ఉందన్నారు. ఈ సమావేశంలో నూతన నగర అధ్యక్షులు అఫ్జల్‌ఖాన్, అబ్దుల్ సత్తార్, కదిరి ప్రసాద్‌గౌడ్, సంజయ్‌కాంత, బాలసుబ్బ రాయుడు, చిన్నకుళా యప్ప తదితరులు పాల్గొన్నారు. అనంతరం నగర అధ్యక్షులుగా ఎంపికైన అఫ్జల్‌ఖాన్‌ను సన్మానించారు.

పీలేరు బ్రాహ్మణ సంఘంఆధ్వర్యంలో గణేష్ నిమజ్జనం

విశాలాంధ్ర- పీలేరు :పీలేరు బ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో శివరాంపురంలో శ్రీ భ్రమరాంబా సమేత మల్లికార్జున స్వామి ఆలయం వద్ద గల గార్గేయ నది యందు శ్రీ వినాయక నిమజ్జనం కార్యక్రమం ఆదివారం సాయంత్రం 6 గంటలకు భక్తిశ్రద్ధలతో కోలాహలంగా జరిగినది. షోడశ గౌరీ దేవికి,బొజ్జ గణపయ్యలకు శాస్త్రోక్తంగా పూజలు నిర్వహించి హారతులు సమర్పించారు. మహిళలు గౌరీదేవి, గణపతులపై గానాలాపన గావించారు. బ్రాహ్మణ సంఘ సభ్యులందరూ కుటుంబ సమేతంగా విచ్చేసి ఈ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పీలేరు బ్రాహ్మణ సంఘం అధ్యక్ష కార్యదర్శులు తెనాలి శేషగిరిరావు ఉద్యా ఫణీంద్ర శర్మ,నరసిం హమూర్తి, తెనాలి రామ సుబ్రహ్మణ్యం, విశ్రాంత బ్యాంకు మేనేజర్ విరూపాక్షం కాశీనాథ్, సూత్రం కిరణ్ కుమార్ శర్మ జి వి ఎస్ ఆర్ కే ప్రసాద్, విరూపాక్షం విశ్వనాథ్, విరూపాక్షం ఉదయ్ చంద్, ప్రభాకర్‌రావు, వెంకటేశ్వరరావు, శ్రీధర్‌స్వామి తదితరులు పాల్గొన్నారు.

ఎపి సీనియర్ సిటిజన్స్ ఉచిత కంటి వైద్య పరీక్షలు

విశాలాంధ్ర-మదనపల్లె: స్థానిక జిఆర్టీ ఇంగ్లీష్ మీడియంలో ఎపి సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అన్నలయ్య జిల్లా, మదన పల్లి సభ్యులకు దృష్టి కంటి ఆసుపత్రి డాక్టర్ అగర్వాల్ , మార్కెటింగ్ మేనేజర్ ఇమ్యానియల్, రాజశేఖర్‌లు ఉచిత వైద్య సేవలు వంద నుందికి పైగా అందించారు. ఈ సమా వేశమునకు రాష్ట్ర ఉపాధ్య క్షులు ముని గోపాలకృష్ణ, గౌరవాధ్యక్షులు మునిరత్నమయ్య, కార్యదర్శి నాగరాజు, ఉపాధ్యక్షులు జగన్ మోహన్, ఉపాధ్యక్షులు శకుంతలమ్మ, ప్రొఫెసర్ శ్రీనివాసు, డాక్టర్ గాలిపూడి తిరుపతిరావ్స్ రామచంద్రయ్య, కృష్ణమూర్తి ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. అధ్యక్షులు ముని గోపాల కృష్ణ మాట్లాడుతూ రాష్ట్ర అధ్యక్షులు నారాయణ మూర్తి, రామచంద్ర రాజ్ సలతో మేరకు మెడికల్ క్యాంప్ అన్నమయ్య జిల్లా మదనపల్లె ఓ నిర్వహించడం జరిగిందని తెలిపారు.

అంగళ్లులో ఇద్దరు ప్రైవేట్ డ్రైవర్లపై కత్తులతో దాడి

విశాలాంధ్ర-మదనపల్లి :కురబలకోట మండలంలోని అంగళ్లులో ఇద్దరు ప్రైవేట్ డ్రైవర్ల పై పెద్దపల్లి శివారెడ్డి పేరు చెప్పి 20 మంది రెండు కార్లలో వచ్చి శనివారం రాత్రి కత్తిలతో దాడి చేశారు. కత్తులతో విచక్షణా రహితంగా పొడవడంతో తెట్టు గ్రామం, మండెం వారిపల్లెకు చెందిన నిరంజన్ రెడ్డి, సిటిఎంకు చెందిన ప్రసాద్ ఇద్దరు డ్రైవర్లు తీవ్రంగా గాయపడ్డారు. స్థానికులు బాధితులను చికిత్స కోసం వెంటనే ఆటోలో మదనపల్లి జిల్లా ఆస్పత్రికి తరలించారు. ఆస్పత్రి అత్యవసర విభాగం డాక్టర్లు పరీక్షించి వారికి మెరుగైన వైద్య చికిత్సలు అందించారు. ముదివేడు పోలీసులు కేసు దర్యాపుచేస్తున్నారు.

గ్రామాల్లో సందడిగా గణేష్ నవరాత్రులు

విశాలాంధ్ర- గాలివీడు: మండలంలోని వివిధ గ్రామాల్లో గణపతి నవరాత్రుల సందర్భంగా గణనాథులు కొలువు దీరారు. వినాయక పర్వదినాన్ని పురస్కరించుకుని వివిధ రూపాల్లోని వినాయకులను ప్రతిష్టించి అంగరంగ వైభవంగా పూజలు చేస్తున్నారు. మమ్మేలా రావయ్యా... అంటూ విఘ్నేశ్వరుడికి భక్తజనం స్వాగతం పలికి హారతులు పట్టారు. వినాయక చవితి సందర్భంగా వాడవాడలా నెలకొన్న లంబోదరుడికి రకరకాల నైవె ధ్యాలు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు.విద్యుత్ దీపాలతో మండపాలు వెలిగిపోతున్నాయి.చిన్నా, పెద్దా తేడా లేకుండా మండపాల వద్ద సందడి నెలకొంది. వినాయక వ్రత నియమాలను పాటిస్తూ వ్రత కథ చదివారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా పోలీసులు పటిష్ట బందోబస్తును ఏర్పాటు చేశారు.

ఉచిత వైద్య సేవలు అభినందనీయం

విశాలాంధ్ర-గాలివీడు:మానవతా స్వచ్ఛంద సంస్థ గాలివీడు శాఖ ఆధ్వర్యంలో శ్రీ వేంకటేశ్వర అరవింద్ హాస్పిటల్ తిరుపతి సౌజన్యంతో ఉచిత కంటి వైద్య శిభిరం నిరవహించడం అభినందనీయమని చిన్నమండెం మానవతా చైర్మన్ ఎం. రామచంద్రారెడ్డి పేర్కొన్నారు.ఆదివారం మండల కేంద్రంలోని స్థానిక జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో నిర్వహించిన వైద్య శిభిరానికి 200 మంది హాజరయ్యారు.వైద్య పరీక్షల అనంతరం అందులో 41 మందికి కంటి ఆపరేషన్ అవసరమని గుర్తించి వారిని తిరుపతి అరవింద్ హాస్పిటల్ కు తరలించినట్లు తెలిపారు.ఈకార్యక్రమంలో మానవతా గాలివీడు చైర్మన్ సుబ్బిరెడ్డి,కన్వీనర్ శివారెడ్డి,చంగల్ రాజు,రామకృష్ణ రెడ్డి,డా. శంకర్, రమణారెడ్డి,సుబ్బరాయుడు,వెంకటేశ్వర్లు,సాయి,హీరా, వెంకట్రామిరెడ్డి,మనోహర్‌రెడ్డి, చంద్రారెడ్డి, దామోదర్, డా.నరసింహులు,డా రామచంద్ర రెడ్డి పాల్గొన్నారు.

ముద్దనూరు పత్రికా విలేకరుల సంఘం అధ్యక్షుల ఎన్నిక

విశాలాంధ్ర - ముద్దనూరు : ముద్దనూరు మండల విలేకరుల సంఘం అధ్యక్షుల ఎన్నిక ఆదివారం నాలుగు రోడ్ల కూడలి సమీపంలో ఉన్న వార్త విలేఖరి బాలకృష్ణ ఆఫీస్ నందు మండల పత్రిక విలేకరులతో సమావేశం నిర్వహించి ఏకగ్రీవంగా అధ్యక్షులను ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా సాక్షి విలేఖరి కృష్ణమోహన్, గౌరవ అధ్యక్షులుగా సూర్య విలేకరి రఘు, ఉపాధ్యక్షులు1 గా ప్రజాశక్తి విలేఖరి ఏసుదాసు, ఉపాధ్యక్షులు2గా వార్త విలేఖరి, బాలకృష్ణ, ప్రధాన కార్యదర్శిగా సాయంకాలం దినపత్రిక విలేఖరి భాస్కర్ బాబు, కార్యదర్శిగా విశాలాంధ్ర విలేకరి సుధాకర్, కోశాధికారిగా ప్రజా భూమి విలేఖరి శ్రీను, కార్యవర్గ సభ్యులుగా జ్యోతి విలేఖరి నందకుమార్, తరణం విలేఖరి శివశంకర్. సభ్యులుగా ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షులుగా ఎన్నుకున్న అనంతరం సీనియర్ జర్నలిస్టులను శాలువాతో తోటి విలేకరులు సత్కరించారు.

సమాజ సేవలో పాత్రికేయుల సహకారం ఎన లేనిది

విశాలాంధ్ర-మదనపల్లె : సమాజ సేవలోనూ, వాసవి క్లబ్ నిర్వహిస్తున్న సేవలను సమాజానికి చేరవేయడంతో పాటు గుర్తింపు రావడానికి పాత్రికేయుల సహకారం ఎన లేనిదని వాసవి క్లబ్ ప్రతినిధులు ప్రకటించారు. ఆదివారం స్థానిక ఆర్టీసీ బస్టాండ్ సమీపంలోని ఓ ప్రయివేటు ఫంక్షన్ హాల్‌లో వాసవి క్లబ్, వాసవి వనిత క్లబ్ సెంట్రల్‌ల సంయుక్త ఆధ్వర్యంలో పాత్రికేయులకు సన్మానం, వాసవి క్లబ్ ప్రతినిధులకు ఘనంగా సన్మానించారు. వాసవి క్లబ్ అధ్యక్షులు అక్కిశెట్టి శ్రీనాథ్ మరియు కార్యదర్శి పొనగంటి అమర్ నాథ్ ల ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వాసవి క్లబ్ వ్యవస్థాపకులు కెఎస్ కృష్ణ మూర్తి, క్యాబినెట్ సెక్రటరీ పులిరాజ్ ఆనంద్, కోశాధికారి రెడ్డి లక్ష్మి దీపక్, బి కె అనిల్, కృష్ణ రావు, నరేంద్ర కుమార్, లక్ష్మిపతి, కూనప్రభాకర్‌లు హాజరయ్యారు. ఈ సందర్భంగా కె ఎస్. కృష్ణమూర్తి మాట్లాడుతూ వాసవి క్లబ్ ఆధ్వర్యంలో ఉమ్మడి చిత్తూరు జిల్లా కె తలమానికంగా అన్ని విభాగాల్లో సేవలు అందించి ఆదర్శం నిలవడం జరిగిందని స్పష్టం చేసారు. మానవ సేవయే మాధవ సేవా అనే సూక్తి ని నిజం చేస్తూ సామజిక సేవా కార్య క్రమాలు, ఆధ్యాత్మిక కార్యక్రమాలు, ఆర్థిక చేయూత తో పాటు వేసవి లో ప్రజల దాహర్తి తీర్చడం కోసం మజ్జిగ పంపిణి, ప్రజల ఆరోగ్యానికి ప్రాధాన్యత ఇస్తూ, ఉచిత వైద్య శిబిరాలు, రక్త దాన శిబిరాల తో అనేక సేవా కార్యక్రమాలు చేపట్టి జిల్లా లోనే ప్రథమ స్థానంలో నిలవడం జరిగిందని గుర్తు చేశారు. వాసవి క్లబ్స్ చేపట్టిన కార్యక్రమాలకు పత్రికల ద్వారా వార్తలు అందిస్తూ తమ సేవలకు మరింత గుర్తింపు ఇవ్వడంలో పాత్రికేయుల సహకారానికి కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం వాసవి క్లబ్ సేవలకు సంపూర్ణ సహకారం అందిస్తూ అండగా నిలిచిన వారికీ, క్లబ్ ప్రతిని ధులకు, పాత్రికేయులకు దుశ్యాలువతో సన్మానించారు. ఈ కార్యక్రమం లో వాసవి క్లబ్, వాసవి మహిళా క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

టిడిపి పొలిట్ బ్యూరో సభ్యులు శ్రీనివాసుల రెడ్డి జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : కడప పట్టణంలో పండుగ వాతావరణంలా తెలుగుదేశం పార్టీ పొలిట్ భ్యురో సభ్యులు శ్రీనివాసులు రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా జరుపుకుంటున్నామని తెలుగు దేశం పార్టీ నేతలు అందురి రామ్ ప్రసాద్ రెడ్డి, రాజగోపాల్ రెడ్డి, బోనం సిలాస్‌లు పేర్కొన్నారు.ఆదివారం కడప నగరంలో అప్సర సర్కిల్ వద్ద టీడీపీ ఆఫిస్‌లో శ్రీనివాసులు రెడ్డి జన్మదినం సందర్భంగా కేక్ కట్ చేసి పెద్ద ఎత్తున వేడుకలునిర్వహించారు. అలాగే కడప నగరం లో వాడ వాడలా కేకులు కట్ చేసి అందరికి పంచిపెట్టారు.అదే విధంగా అన్న దాన కార్యక్రమాలు నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన నిండేనూ రేళ్లు ఆయురారోగ్యాలతో, అష్టైశ్వ ర్యాలతో ప్రజల కు మంచి సేవలు అందించాలని ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

పెండ్లూరులో ఇరు వర్గాల ఘర్షణ

విశాలాంధ్ర-వేముల : పెండ్లూరు గ్రామంలో శుక్రవారం రాత్రి ఇరువర్గాల ఘర్షణలో పలువురుపై కేసు నమోదు చేసినట్టు ఎస్సై ప్రవీణ్ కుమార్ రెడ్డి తెలిపారు.ఎస్సై తెలిపిన ప్రకారం శుక్రవారం రాత్రి పెండ్లూరు గ్రామంలో నాగేళ్ల మహేశ్వర్ రెడ్డి, కల్లూరి చంద్రవర్ధన్ రెడ్డి వర్గాలు ఒకరిపై ఒకరు దాడి చేసుకోవడంతో మహేశ్వర్ రెడ్డి,చంద్రవర్ధన్ రెడ్డిలతో పాటు ఇరువర్గాలలోని మరి కొందరిపై కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై ప్రవీణ్ కుమార్ తెలిపారు.

ప్రభుత్వ ఆసుపత్రిలో ఉచితంగా వైద్య పరీక్షలు

విశాలాంధ్ర- బ్రహ్మంగారి మఠం : మండల కేంద్రము పరిధిలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఉచితంగా వైద్య పరీక్షలు సిబిపి (కంప్లీట్ బ్లడ్ పిక్చర్) మీ రక్తంలో ఉన్న ఎర్ర రక్త కణాలు, తెల్ల రక్త కణాలు, ప్లేట్ లెట్ కణాల సంఖ్యను తెలియచేస్తుంది. ఈ పరీక్ష ద్వారా మీకు ఒంట్లో ఇన్ఫెక్షన్ ఉంటే తెలుసుకోవచ్చు. డెంగీ జ్వరం యొక్క తీవ్రతను తెలుసుకోవచ్చు .ఈ పరీక్ష బయట చేయించుకుంటే రూ.300, గవర్నమెంట్ హాస్పిటల్ లో ఉచితం డెంగీ జ్వరం పరీక్ష బయట చేయించుకుంటే 600, గవర్నమెంట్ హాస్పిటల్‌లో ఉచితం మలేరియా పరీక్ష బయట చేయించుకుంటే రూ.200, గవర్నమెంట్ హాస్పిటల్ లో ఉచితం టైఫాయిడ్ పరీక్ష బయట చేయించుకుంటే రూ. 200, గవర్నమెంట్ హాస్పిటల్ లో ఉచితం కొలెస్ట్రాల్ స్థాయి పరీక్ష బయట చేయించుకుంటే రూ. 300, గవర్నమెంట్ హాస్పిటల్ లో ఉచితం సీరం క్రియాటినిన్ (మీ కిడ్నీల పనితీరు తెలుసుకునే పరీక్ష) బయట చేయించుకుంటే రూ. 150, గవర్నమెంట్ హాస్పిటల్‌లో ఉచితం యూరిన్ ఎగ్జామినేషన్ (మూత్ర పరీక్ష) బయట చేయించుకుంటే ?100, గవర్నమెంట్ హాస్పిటల్‌లో ఉచితం ఈ.సీ.జీ బయట చేయించుకుంటే రూ. 250, గవర్నమెంట్ హాస్పిటల్ లో ఉచితం హెపటైటిస్ బయట చేయించుకుంటే ?500, గవర్నమెంట్ హాస్పిటల్ లో ఉచితం బ్లడ్ గ్రూప్ బయట చేయించుకుంటే రూ.50, గవర్నమెంట్ హాస్పిటల్‌లో ఉచితం గల్ల పరీక్ష (క్షయ మరియు ఇతర ఊపిరితిత్తుల వ్యాధులకు) బయట చేయించుకుంటే 200, గవర్నమెంట్ హాస్పిటల్ లో ఉచితం షుగర్ పరీక్ష బయట చేయించుకుంటే 50, గవర్నమెంట్ హాస్పిటల్‌లో ఉచితం ప్రధాన్ మంత్రి సురక్షిత్ మాతృత్వ అభియాన్ కార్యక్రమంలో భాగంగా ప్రతి నెల 9 వ తేదీన గర్భవతులకు సంబంధించిన అన్ని రకాల రక్త పరీక్షలు ఉచితంగా చేయబడును. నార్మల్ డెలివరీలు చేయబడును ప్రతి నెలా 104 వాహనం ద్వారా పల్లెల్లో షుగర్, బీపీ మరియు ఇతర సమస్యలకు మందుల పంపిణీ జరుగుతుంది.సమయం: ప్రతి రోజూ ఉదయం 9 నుంచి సాయంత్రం 4 వరకు (ఆదివారాలు, ప్రభుత్వ సెలవు దినాలు మినహాయింపు) కావున బ్రహ్మంగారి మఠం మండల పరిధిలోని ప్రజలు ఈ ఉచిత సదుపాయాలను ఉపయోగించుకోవాలని తెలియజేశారు.

ఒంటిమిట్టలో చమర్తి జగన్మోహన్ రాజు పర్యటన

విశాలాంధ్ర - ఒంటిమిట్ట : ఒంటిమిట్టలో ఆదివారం టిడిపి రాజంపేట పార్లమెంట్ అధ్యక్షుడు చమర్తి జగన్మోహన్ రాజు పర్యటించారు. ఈ సందర్భంగా ఒంటిమిట్ట శ్రీరాముల ఎత్తిపోతల పథకం నీటి పంపింగ్ కేంద్రాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు సాగునీటి అవసరాలకు మేరకు శ్రీరామ ఎత్తిపోతల పథకం ద్వారా ఒంటిమిట్ట చెరువుకు పూర్తిస్థాయిలో నీటిని నింపేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు. చెరువు పూర్తిస్థాయిలో నీటితో నింపడానికి ఎన్ని రోజులు పడుతుందని అధికారులు అడిగి తెలుసుకున్నారు. అనంతరం రామాలయంలోని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఆయనకు ఆలయ మర్యాదలతో అర్చకులు స్వాగతం పలికారు. ఒంటిమిట్ట కల్లా వీధిలో జగన్మోహన్ రాజు వినాయకుడిని దర్శించుకున్నారు. వినాయక మండపంలోని నిర్వాహకులు ఆయనకు ఘన స్వాగతం పలికారు. మండపం వద్ద ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు.

వినాయక చవితిలో కోలాట భక్తాదుల కంకణం,గజ్జ పూజ మహోత్సవం

విశాలాంధ్ర - బ్రహ్మంగారి మఠం : గుండాపురం గ్రామంలో గజ్జ పూజ మహెూత్సవం సందర్భంగా కోలాట భక్తాదులందరూ ఒక్క ప్రొద్దుతో ఉండి కంకణాలు కట్టుకొని గణపతిని, వారి గురువైన ఎస్. భజన పుల్లయ్యని గౌరవ మర్యాదలతో భక్తితో పూజించారు. ఈ సందర్భంగా అచ్చలానంద ఆశ్రమం పిఠాధిపతులు విరజానంద స్వామి మాట్లాడుతూ, మొదట బ్రహ్మంగారిమఠంలో జానపద సాహిత్యంలోనూ, చెక్కభజన, జడ కోలాటంలో నేటికీ మేటిగా ఉన్న గురువు ఎస్ భజన పుల్లయ్య అన్నారు. ఆయన చిన్నతనం నుండి అనేక ఒడిదుడుకులను ఎదుర్కొని గ్రామాలలో పర్యటించి చివరికి కొండాపురం వచ్చి సుమారు 50 సంవత్సరములు తమ కలను పూర్తిచేసుకుని గోల్డెన్ జూబ్లీని గుండాపురం గ్రామంలో వారి చిన్ననాటి నుండి నేర్చుకున్న శిష్యుల వద్ద ఘనంగా ఏర్పాటు చేసుకోవడం ఎంతో శుభ పరిమాణం అని ఆయన అన్నారు . ఈ సమయంలో ఈ చెక్కభజనకు మొదట నేర్చుకోవాలని తలపెట్టిన బేరి .సిద్ధారెడ్డి నీ మరచిపోలేమని ఆయన అన్నారు. తదనంతరం సభాధ్యక్షులు ఎస్. ఈశ్వర్ రెడ్డి గారి చక్కటి వాక్చాతుర్యముతో వచ్చిన అతిథులను సాధారంగా గౌరవ మర్యాదలతో భక్తాదుల మధ్యకు ఆహ్వానించారు. మొదటగా తోట్లపల్లి గ్రామంలో వెలసిన అచ్చలానంద ఆశ్రమ వ్యవస్థాపకులు, శ్రీ విరజానంద స్వాముల వారిని పూలమాలతోను ఆహ్వానించారు. తదనంతరం యోగి వేమన యూనివర్సిటీ నుండి వచ్చిన ఎన్. ఈశ్వర్ రెడ్డి సాంస్కృతిక కలలకు ఎంతో వన్నె తీసుకురావాలనే తపనతో ఆయనను ఈ గ్రామస్తులు ఇక్కడికి ఆహ్వానించి ఆయనకు పూలమాలతో సత్కరించారు.

వినాయకుడి ప్రథమ పూజా కార్యక్రమంలో ప్రముఖులు

విశాలాంధ్ర-మదనపల్లె: వినాయక చవితి పండుగ సం దర్భంగా అన్నమయ్య జిల్లా మదనపల్లె పట్టణం కమ్మవీధి నందు వినాయక చవితి ఉత్సవ కమిటీ వారు ఏర్పాటు చేసిన వినాయకుడి ప్రథమ పూజా కార్యక్రమంలో మదనపల్లి శాసనసభ్యులు షాజహాన్ భాషా ,మిట్స్ కళాశాల అదినేత నాదెళ్ల విజయభాస్కర్ చౌదరిలు పాల్గొన్నారు. వీరికి ఉత్సవ కమిటీ వారు తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర తెలుగు దేశం పార్టీ కార్యనిర్వాహక కార్యదర్శి రాటకొండ మధుబాబు,మిట్స్ కళాశాల చైర్మన్ నాదెళ్ల ద్వారకనాథ్, మాజీ టౌన్ బ్యాంక్ చైర్మన్ నాదెళ్ల విద్యాసాగర్, నాదెళ్ల శివ ,బోయపాటి గోపాల్ రెడ్డి, రాజంపేట పార్లమెంట్ రైతు కార్యనిర్వా హక కార్యదర్శి వంటికొండ వెంకటేష్,షంషీర్,సంగం హరి, రాజంపేట పార్లమెంట్ కార్యాలయ కార్యదర్శి పూల మురళి, బోయపాటి రానా,కునుకుంట్ల హేమంత్ చౌదరి, బోయపాటి రవి, అడ్వకేట్ గణపతి నాయుడు,చిన్ని, పెంచుపాడు స్వామి, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా వాసు పుట్టినరోజు వేడుకలు

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : టిడిపి పోలిట్ బ్యూరో సభ్యులు, జిల్లా అధ్యక్షులు ఆర్. శ్రీనివాసరెడ్డి పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆదివారం పాత కడప టిడిపి నాయకులు వెంకటసుబ్బయ్య రైస్ మిల్లులో 25 కేజీల భారీ కేకును టిడిపి నాయకులు కృష్ణారెడ్డి,మాజీ కార్పొరేటర్ ఇసుకపల్లి చైతన్య,ఎద్దుల శంకర్ కట్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ప్రజా సంక్షేమానికి కృషి చేస్తుందని పేర్కొన్నారు. శ్రీనివాసరెడ్డి, ఎమ్మెల్యే మాధవి మరిన్ని ఉన్నత పదవులు అలంకరించాలని ఆకాంక్షించారు. పుట్టినరోజు సందర్భంగా ఆయురారోగ్యాలతో ఉండాలని ఆ భగవంతున్ని ప్రార్థించారు. జిల్లా, కడప నియోజకవర్గ అభివృద్ధికి శక్తి వంచన లేకుండా కృషి చేయడం అభినందనీయమని చెప్పారు. వాసు నాయకత్వంలో తాము పని చేస్తామని తెలిపారు. నియోజకవర్గ అభివృద్ధికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ సురేష్, నాయకులు శేఖర్ రెడ్డి, శ్రీధర్, నూనె కృష్ణ, రాజి, సుధాకర్, మోడమింద పల్లె సురేష్, మనోజ్ కుమార్, శ్రీనాథ్, సుమిత్ర, అనిక రమణ, దశ కుమార్, నాగేశ్వరరావు, ఆడవాళ్ల రాజా, సుధీర్, అభిమానులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

వినాయక విగ్రహాలకు ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు

విశాలాంధ్ర – రైల్వేకోడూరు : నియోజక వర్గం చిట్వేల్ పట్టణంలోని అమ్మవారి శాల, ఎన్టీఆర్ నగర్,కెఎస్ అగ్రహా రం, ఎస్టీ కాలనీ తదితర ప్రాంతాలలో ని వినాయక విగ్రహాల మండపాల వద్ద తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి ముక్కా రూపానందరెడ్డి సతీమణి వరలక్ష్మి అధ్వర్యంలో ఆదివారం ఎమ్మెల్యే అరవ శ్రీధర్, తెలుగు యువ నాయకులు ముక్కా సాయివికాస్ రెడ్డి భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు అభిషేకాలు నిర్వహించారు.స్థానికులు ఎమ్మెల్యే కి,సాయి వికాస్ రెడ్డికి పూలవర్షం కురిపిస్తూ వినూత్న శైలిలో ఘన స్వాగతం పలికారు.ఇద్దరికీ శాలువా కప్పి పూలమాలవేసి సన్మానించి తీర్థ ప్రసాదాలు అందజేసి అబిమానాన్ని చాటుకున్నారు.వీరి వెంట కూటమి నాయకులు బత్తిన వేణుగోపాల్ రెడ్డి,ఎస్ఐ రఘురాం,చిట్వేల్ టిడిపి మాజీ మండల అధ్యక్షులు లారీ సుబ్బరాయుడు, తనయులు కాకర్ల నాగార్జున, కోటేశ్వర, తుంగా దినేష్,చందు,బాలు శివ తదితరులు పాల్గొని ప్రత్యేక పూజలు అభిషేకాలు నిర్వహించారు.

వైవీయూలో ఎకో ఫ్రెండ్లీ గణేశుడు



విశాలాంధ్ర– కడప వైవీయూ : యోగి వేమన విశ్వవిద్యాల యంలో విద్యార్థుల ఆధ్వర్యంలో గణేష్ ఉత్సవాలు మొదలయ్యాయి. ఎకో ఫ్రెండ్లీ గణేశా విగ్ర హాన్ని ఏర్పాటు చేశారు. శాస్త్రోక్తంగా పూజలు నిర్వహించి ప్రసాదాన్ని పంపిణీ చేశారు. విశ్వవిద్యాలయంలోని విద్యార్థు లు, పలువురు అధ్యాపకులు వినాయకుని కాయ కర్పూరం సమర్పించి దీవెనలు అందుకున్నారు. వంశీ కృష్ణ, చంద్ర శేఖర్ , భరత్ కుమార్, పవన్ కళ్యాణ్, అబ్దుల్ రహీం, గౌతమ్, గోపి, రేవంత్, సాయి చరణ్, ప్రణయ్ తదితర విద్యార్థుల ఆధ్వర్యంలో ఉత్సవాలు కొనసాగుతున్నాయి.

ప్రొద్దుటూరు చరిత్రను చాటి చెపుతాం

విశాలాంధ్ర– ప్రొద్దుటూరు: ప్రొద్దుటూరు చరిత్ర, సంస్కృతిని ప్రపంచానికి తెలియ జేయా లని ప్రొద్దుటూరు "ఆన్థమ్" ను టీడీపీ నాయకులు జీవి ప్రవీణ్కుమార్ రెడ్డి విడుదల చేశారు. శనివారం వైఎంఆర్ కాలనీలోని తన స్వగృహంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో డాక్టర్ జీవి ప్రవీణ్కుమార్ రెడ్డి మాట్లాడుతూ ప్రొద్దుటూరు ప్రాముఖ్యత ను సంతరించుకున్న ఆలయాలు మరియు ఆలయాలలో జరిగే విశేష పూజలు, నవరాత్రుల గురించి వివరిస్తూ ప్రొద్దుటూరు చారిత్రక విశేషాలను తెలియజేసే వీడియోను, లోగోను ఆయన ఆవిష్కరించారు. ప్రొద్దుటూరు ఖ్యాతిని తెలిపే ఈ ప్రొద్దుటూరు ఆన్థమ్ని ప్రజలు ఆదరించి ప్రచారం చేయాలని కోరారు.

కాంగ్రెస్పార్టీ అన్నమయ్య జిల్లా అధ్యక్షుడిగా గాజుల భాస్కర్



విశాలాంధ్ర–రాయచోటిటౌన్: కాంగ్రెస్ పార్టీ అన్నమయ్య జిల్లా అధ్యక్షుడిగా సుం డుపల్లి మండలం ముడుంపాడు గ్రామ పంచాయతీకి చెందిన గాజుల భాస్కర్ ను కాంగ్రెస్ అధిష్ఠానం ఏకగ్రీవంగా ఎంపిక చేసినట్లు ఆయన అభిమా నులు తెలిపారు. సుదీర్ఘకాలం కాంగ్రెస్ పార్టీని నమ్ముకుని, పార్టీ బలోపేతం కోసం పనిచేయడంతో గుర్తించినట్లు తెలిపారు. ఈ సంద ర్భంగా ఆయన కాంగ్రెస్ పార్టీ అధిష్ఠానానికి కృతజ్ఞతలు తెలిపారు. జిల్లాలో కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేస్తానని తెలియజేశారు.

జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి కృషి

ఏపియూడబ్ల్యూజె రాష్ట్ర కార్యదర్శి పి.రామసుబ్బారెడ్డి

విశాలాంధ్ర–వేంపల్లి: సమాజాభివృద్ధికి తమవంతుగా కృషి చేస్తున్న జర్నలిస్టుల సమస్యల పరి ష్కారానికి కలిసి కట్టుగా కృషి చేద్దామని ఆంధ్ర ప్రదేశ్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్టులు రాష్ట్ర కార్యదర్శి పల్లెటి రామ సుబ్బారెడ్డి అన్నారు. ఆదివారం స్థానిక రోడ్డు భవనాల శాఖ అతిథి గృహంలో ఏపియూడబ్ల్యూజె మండల కొత్త కమిటీని ఏర్పాటు చేశారు. మండల కమిటీ అధ్యక్షునిగా వి.రఘునాథ్ రెడ్డి, కార్యదర్శి బి.జయచంద్ర, కోశాధికారిగా జిఎస్. ఖదీర్, గౌరవ అధ్యక్షులు మహబూబ్ బాషా తో పాటు మండల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమానికి ఏపిడబ్ల్యూజె రాష్ట్ర కార్యదర్శి పల్లెటి రామసుబ్బారెడ్డి, జర్నలిస్టు స్పోర్ట్స్ రాష్ట్ర కన్వీనర్ బి.శ్రీనాథ్ రెడ్డి, ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా అధ్యక్షుడు రమణారెడ్డి, జడ్పీటీసీ సభ్యుడు ఎమ్.రవికుమార్ రెడ్డి, వేంపల్లె సర్పంచ్ ఆర్.శ్రీనివాసులు, ఎస్సై తిరుపాల్ నాయక్, టిడిపి మండల కన్వీనర్ రామమునిరెడ్డి, జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శి జయరామిరెడ్డి, మాజీ ఎంపిటిసి జీవి రమణ, నాయకుడు రజనీకాంత్ రెడ్డి, బిజెపి జిల్లా ఉపాధ్యక్షురాలు పి.సుష్మా, ప్రధాన కార్యదర్శి గాలి హరిప్రసాద్ లు హాజరై మాట్లాడారు. ప్రభుత్వా నికి, ప్రజానీకా నికి వారధిగా కృషి చేస్తున్న జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి ముందు వరుసలో ఉంటామన్నా రు. అలాగే టిడిపి నియో జకవర్గ ఇంచార్జ్ బిటెక్ రవి నైతృత్వంలో జర్నలిస్టులందరికి ఇళ్ల పట్టాలు మంజూరు చేయిస్తామని వేంపల్లె టిడిపి మండల కన్వీనర్ రామమునిరెడ్డి అన్నారు. సర్పంచ్ రాచినేని శ్రీనివాసులు ప్రెస్ క్లబ్ ఏర్పాటుకు అవసరమైన స్థలాన్ని కేటాయిస్తామని చెప్పడం హర్షణీయమని జర్నలిస్టు స్పోర్ట్స్ రాష్ట్ర కన్వీనర్ బి.శ్రీనాథ్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా ఉపాధ్యక్షుడు బి.శివకేశవరెడ్డి, ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులు తదితరులు పాల్గొన్నారు.

ఏపీడబ్ల్యూయూజే మండలశాఖ కార్యవర్గం ఏర్పాటు

వేంపల్లె మండలశాఖ ఏపీడబ్ల్యూయూ జే కార్యవర్గం ఏర్పా టైంది. ఆ మేరకు ఏపీడబ్ల్యూయూజే రాష్ట్ర కార్యదర్శి రామ సుబ్బారెడ్డి ఆధ్వర్యంలో మండల అధ్యక్షుడిగా రఘు నాద రెడ్డి, ఉపాధ్యక్షులుగా బీగాల రామ కృష్ణ, మనోహర్, సెక్రట రీగా చంద్ర, ఆర్గనైజింగ్ సెక్రట రీలుగా అమర్ నాథరెడ్డి, శ్రీనివాసులరెడ్డి ఎన్నికయ్యారు. జర్నలిస్టుల సంక్షేమం కోసం తాము కృషి చేస్తామని నూతన కార్యవర్గం వెల్లడించింది.

రూ.50వేలు ఆర్థిక సాయం

విశాలాంధ్ర–వేంపల్లి: టీచర్ నరసింహారెడ్డి సుకన్య దంపతులు సీఎం సహాయ నిధికి 50 వేల రూపాయలు చెక్కు రూపంలో పులివెందుల నియోజకవర్గ ఇంచార్జ్ శ్రీ మా రెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి గారి అందించడం జరిగినది ఇలాంటి కార్యక్రమాలు గతంలో ఎన్నో చేశారని రవీంద్రనాథ్ రెడ్డి గారు ఆ దంపతులను పొగడడం జరిగింది ఈ కార్యక్రమంలో నరసింహారెడ్డి కుమారుడు భాను ప్రకాష్ రెడ్డి మరియు కోడలు రమ్యారెడ్డి మండల కన్వీనర్ రామ మునిరెడ్డి రఘునాథ రెడ్డి రజినీకాంత్ రెడ్డిపసుపులేటి వీరభద్ర మద క శ్రీనివాసులు గోగుల మల్లీ మొదలగు వారు పాల్గొన్నారు

ఉద్యోగ విరమణ ఉపాధ్యాయునికి ఘన సన్మానం

సుబ్బిరెడ్డి సేవలు ప్రశంసనీయం: డిప్యూటీ డీఈఓ రాజగోపాల్రెడ్డి

విశాలాంధ్ర– యర్రగుంట్ల : ఎర్రగుంట్ల మెయిన్ పాఠశాలలో ప్రధా నోపాధ్యాయు లుగా పనిచేస్తూ గత నెల 31వతేదీ ఉద్యోగ విరమణ పొందిన కె.సుబ్బిరెడ్డికి మండల పరిధిలోని పోట్లదుర్తి గ్రామ పెన్నానది ఒడ్డున గల ఓ ప్రైవేటు ఫంక్షన్ హాలులో ఆదివారం సన్మాన సభ జరిగింది. ముఖ్య అతిథిగా హాజరైన డిప్యూటీ డీఈఓ రాజగోపాల్రెడ్డి మాట్లాడుతూ 1987లో ఉపాధ్యాయ వృత్తిలోకి ప్రవేశించిన సుబ్బిరెడ్డి అనేక మంది విద్యార్థులకు విజ్ఞానాన్ని అందించి వారి సంక్షేమానికి కృషి చేసిన ఘట నలు మరువలేనివని కొనియాడారు. 37 ఏళ్ల ఉపాధ్యాయ వృత్తిలో అనేక అవార్డు లు సుబ్బిరెడ్డి సొంతం చేసుకోవడం ఆయన పనితీరుకు నిదర్శనమని గుర్తుచేశారు. విద్యార్థులకు క్రమశిక్షణతో కూడిన విద్యనందించడం, పాఠశాల పరిసరాల పరిశుభ్రతకు కృషి, విద్యార్థులకు అవసరమైన మౌలిక వసతుల కల్పన, దాతల సహకారంతో విద్యార్థులకు విద్యా సామాగ్రిని అందించడం వంటి అంశాలు పదిలంగా ఉండిపోతాయని ప్రశంసించారు. సుబ్బిరెడ్డి నిర్విరామ కృషి ఆయన వద్ద విద్యనభ్యసించిన విద్యార్థులు ఉన్నత స్థానాల్లో ఉండటమే అందుకు ప్రత్యక్ష ఉదాహరణ అని నొక్కివొక్కా ణించారు. ఉద్యోగ విరమణ పొందే చిట్టచివరి క్షణం వరకు తరగతి గదిలో బోధన చేసిన సుబ్బిరెడ్డి తన విధి నిర్వహణలో వందశాతం విజయం సాధించారని శ్లాఘించా రు. అంతకుముందు సుబ్బిరెడ్డిని తెదేపా సీనియర్ నాయకులు సిఎం సురేష్నాయుడుతో పాటు పలువురు దుశ్శాలువలు, పూలమాలలతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమానికి హాజరైన ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు, సుబ్బిరెడ్డి స్నేహితులు, బంధువులు, హితులు, సన్నిహితులు, శ్రేయోభిలాషులు విందు భోజనం ఆరగించారు. సహచర ఉపాధ్యాయులు, అధికారులతో తనకు ఉన్న సాన్నిహిత్యాన్ని ఈ సందర్భంగా గుర్తుకు తెచ్చుకున్న సుబ్బిరెడ్డి ఒకింత భావోద్వేగానికి లోనయ్యారు.

కుక్కల దాడిలో జింక మృతి

విశాలాంధ్ర– రామాపురం: కుక్కల దాడిలో జింక శనివారం మృతి చెంది నట్లు ఇన్చార్జి ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ భరణి కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శనివారం అడవి ప్రాంతం నుండి కిందికి రావడంతో కుక్కలు వెంబడించి రామపురం మండల కేంద్రానికి సమీపంలో సరస్వతి పల్లె క్రాస్ రోడ్డు ప్రాంతంలో కుక్కల దాడి లో జింక మృతి చెందిందని అన్నారు. స్థానికుల సమాచారం మేరకు ఫారెస్ట్ అధికా రులు జింకను స్వాధీనం చేసుకొని ఆది వారం అడివి ప్రాంతాల్లోకి తీసుకువెళ్లి పశువుల వైద్యాధికారి మహేష్ పోస్టుమార్టం జరిపిన అనంతరం ఫారెస్ట్ సిబ్బంది అడివి ప్రాంతంలోకి తీసుకెళ్లి ఖననం చేసినట్లు ఇన్చార్జి ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ భరణి కుమార్ తెలిపారు. జింక వయసు సంవత్సరం వయసు ఉంటుందన్నారు.

మంత్రి మండిపల్లిని కలిసిన ముక్తియార్

విశాలాంధ్ర–ప్రొద్దుటూరు: రాష్ట్ర రవా ణా శాఖ మంత్రి మండిపల్లి రాం ప్రసాద్ రెడ్డిని టీడీపీ రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి వీఎస్ ముక్తియార్ ఆయన కార్యాలయంలో మర్యాదపూర్వ కంగా కలిశారు. అనంతరం మంత్రిని శాలువాతో ఘనంగా సన్మానించారు. అనంతరం పలు విశయాలపై ఆయన తో చర్చించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర కార్యదర్శి గాజుల ఖాదర్ బాషా, స్వర్ణకారుల సంఘం ప్రెసిడెంట్ ఇలియాస్(ఉప్పలూరు), దాదాపీర్, సాధక్ తదితరులు పాల్గొన్నారు.

వృద్ధులకు అన్నదానం

విశాలాంధ్ర– ప్రొద్దుటూరు: పట్టణం లోని స్థానిక వీం బ్రహ్మేంద్ర స్వామి వృధా శ్రమం లో తన పుట్టిన రో జు సంద ర్భం గా శని వారం నాడు న్యా య వాది సుమంత్ కుమార్ అన్నదాన కార్యక్ర మం చేశారు. వృద్ధు లను ప్రతి ఒక్కరూ గౌరవించాలని, వృద్ధులను నిర్లక్ష్యం చేయకూడదని కోరారు. తన పుట్టిన రోజు సందర్భం గా వృద్ధాశ్ర మంలో అన్నదానం చేయడం సంతో షంగా ఉందని, ప్రతి ఒక్కరూ ఇలాంటి వారిని ఆదుకోవాలని తెలిపారు. ఈ అన్నదాన కార్యక్రమంలో న్యాయవాదు లు బాలాజీ, దినేష్ పాల్గొన్నారు.